సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 17 ఏప్రిల్ 2024 పేజీలు 11

## ప్రజాదరణతో ప్రచారంలో

# దూసుకుపోతున్న ఈటల

### కాంగ్రెస్‌కి ఓటు వేస్తే దాని విలువ జీరో

### ప్రజలంతా ఒక వైపు, అమ్ముడుపోయే నాయకులంతా ఒక వైపు





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; బీజేపీలో చేరేవారు త్యాగం చేస్తున్నట్టు లెక్క త్యాగధ నులకు స్వార్థ పరులకు మధ్య పోటీ ఇది పేదవాళ్ల బ్రతుకులు మరింత బాగుపడాల ంటే.. సుస్థిర పాలన కొనసాగాలంటే.. అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని, నిండు మనసుతో తనతో పాటు మోదీని ఆశీర్వదించాలని ఈటెల ఓటర్లను కోరారు. 35 సంవత్సరాలుగా నేను ఇక్కడ స్థానికున్ని, నేను ఎలా ఎదిగానో ఇక్కడున్నవా ళ్లందరికీ తెలుసు. కేసీఆర్ నాయకులను చేర్చుకుంటే ఎలా చేర్చుకుంటారు అని కొట్లాడిన కాంగ్రెస్ నే, ఇప్పుడు అధుకారంలోకి రాగానే అదే పని చేస్తుందని ఈటెల ఎద్దేవా చేసారు. దింపుడు కల్లం ఆశతో ఒక్కో

మిగతా 2లో

## పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు

- ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల
- ఏప్రిల్ 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఓటింగ్ శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి
- విస్తృతంగా స్వీప్ కార్యక్రమాల నిర్వహణ
- పిడబ్ల్యూడి, ఉమెన్, యూత్, మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్ లో హైదరాబాద్, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారులతో కలిసి మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల చేయబోతున్నామని, నోటిఫికేషన్ రాగానే నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సెలవు రోజు ఆదివారం మినహా ఈనెల 18 నుండి 25 వరకు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల సమయంలో నామినేషన్లను స్వీకరిస్తారని తెలిపారు.

మిగతా 2లో

## సునీత మహేందర్ రెడ్డిని

# భారీ మెజారిటీతో గెలిపించాలి

### ఆత్మీయ సమ్మేళనాలలో కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో మూడుసార్లు ఎన్నికలు జరగ్గా రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులే విజయ బావుటా ఎగురవే శారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి ఈ సీటు కంచుకోటగా మారింది. మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీకి కంచు కోట అని, ఇప్పటి వరకు బీఆర్ఎస్, బీజేపీ లు ఇక్కడ గెలవలేదని, ఈ ఎన్నికల్లో

మిగతా 2లో

# సమస్యలు పరిష్కరిస్తా

### ఎంఎల్ఏ సుధీర్ రెడ్డి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: నాగోల్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీ సమస్యల మీద ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా కాలనీవాసులు మాట్లా డుతూ అయ్యప్ప కాలనీలో గల బాక్స్ డ్రైన్స్ నిర్మాణం

మిగతా 2లో



# బీఆర్ఎస్ కంచుకోట కంటోన్మెంట్

- బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి అపూర్వ స్పందన
- భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు
- పాల్గొన్న మాజీ మంత్రులు తలసాని, మల్లారెడ్డి
- కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..
- గెలిచేది బీఆర్ఎస్సే : మల్లారెడ్డి
- సాయన్న, లాస్యనందితను తలుచుకుని కన్నీటిపర్యంతమైన నివేదిత
- నివేదితను ఓదార్చిన గులాబీ ముఖ్యనేతలు



డివ్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; దివంగత ఎమ్మెల్యే సాయన్న 30 ఏళ్ల నుంచి కంటోన్మెంట్ కు సేవలందించారని మాజీమంత్రి తలసాని గుర్తుచేశారు. కంటోన్మెంట్ గడ్డ బీఆర్ఎస్ కంచుకోట అని స్పష్టం చేశారు. కంటోన్మెంట్ సమస్యలను ప్రస్తావించే సత్తా ఉన్న పార్టీ బీఆర్ఎస్సేనన్నారు. గులాబీ పార్టీతోనే కంటోన్మెంట్ అభివృాఎద్ధి సాధ్యమన్నారు. కొందరు చేసే తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. ఈనెల 19న నివేదిత నామినేషన్ కార్యక్రమం ఉంటుందని.. 20 నుంచి అన్ని వార్డుల్లోనూ పాదయాత్రలు మొదలవుతాయన్నారు. సాయన్న, లాస్యనందిత లాగే.. నివేదితను కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని కంటోన్మెంట్ ప్రజలకు తలసాని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కంటోన్మెంట్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ఏకగ్రీవానికి ఇతర పార్టీలు సహకరించాలని మాజీమంత్రి మల్లారెడ్డి కోరారు. ప్రజలంతా ఆడబిడ్డను భారీ మెజార్టీతో ఆశీర్వదించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే ఎలాంటి లాభం లేదన్నారు. బీఆర్ఎస్ కు ఓటేస్తేనే కంటోన్మెంట్ అభివృాఎద్ధి కొనసాగుతుందన్నారు. అన్నివర్గాల అభివృాఎద్ధిని కాంక్షించే బీఆర్ఎస్ ను గెలిపించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. కంటోన్మెంట్ లో సొంతిల్లు కూడా లేకుండా అతి సాధారణ జీవితం గడుపుతున్న సాయన్న కుటుంబానికి అందరూ అండగా నిలవాలని కోరారు. కంటోన్మెంట్ తో పాటు మల్కాజ్ గిరి ఎంపీ స్థానంలోనూ గులాబీజెండాను రెపరెపలాడించాలని కంటోన్మెంట్ ఎన్నికల బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో చివరగా ప్రసంగించిన నివేదిత కన్నీటి పర్యంతమయ్యారు. తన తండ్రి, దివంగత ఎమ్మెల్యే సాయన్న తనకు అతిపెద్ద బీఆర్ఎస్ కుటుంబాన్ని ఇచ్చి వెళ్లారని చెప్పారు. ఈ సందర్భంగా సాయన్న, నివేదితను తలుచుకుని ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. నివేదితను గులాబీశ్రేణులంతా ఓదార్చారు. సాయన్న కుటుంబానికి తామంతా అండగా ఉంటామని నినాదాలు చేశారు. ఈ సమావేశంలో మాజీమంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, కంటోన్మెంట్ ఎన్నికల బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నతో పాటు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, లోకనాథ్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ టీఎన్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల హరి, నర్సింహ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, పలువార్డుల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు, ఉద్యమకారులు, సాయన్న అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# ప్రజాదరణతో ప్రచారంలో దూసుకుపోతున్న ఈటల

**మొదటి పేజి తరువాయి :**నాయకున్ని లక్ష నుండి 5 కోట్ల రూపాయలు వెలకట్టి కొనుక్కుంటున్న పరిస్థితి ఒక వైపు ప్రజాస్వామ్యం బ్రతికించడం కోసం బీజేపీలో చేరుతున్న వారు మరో వైపు అన్నారన్న ఈటెల. ప్రలోభాలకు, డబ్బులు, బిల్లులు, పదవుల కోసం కాంగ్రెస్ లో చేరుతుంటే.. మా దాంట్లో మోదీగారు సనాతన ధర్మం కాపాడతారని.. దేశాన్ని ముందుకు తీసుకుని పోతారని చేరుతున్నారన్నా ఈటెల. మోదీగారు పేదింటి బిడ్డ అందుకే 4 కోట్ల పేదవారికి ఇళ్లు కట్టించారు. ప్రగల్భాలు పలికిన కేసీఆర్ పేదల కళ్లలో మట్టికొట్టారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలుచేయకపోతే నేరుగా అమలు చేసే భాద్యత తీసుకుంటాం అని మోదీ గారు కొత్త నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోతే కేంద్రం ఇళ్లు కట్టించే భాద్యత తీసుకుంటుంది. 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. మనిషికి 5 కేజీల చొప్పున 80 కోట్ల మందికి బియ్యం ఐదేళ్లుగా ఇస్తున్నారు.. ఇంకో ఐదేళ్లు ఇస్తా అని హామీ ఇచ్చారు. వ్యాపారం చేసుకునే వారికి 20 లక్షల రూపాయల రుణాలు ఇవ్వనున్నారు. విశ్వకర్మ స్కీమ్ కింద 17 వృా ఎత్తుల్లో పనిచేసేవారికి 20 లక్షల రూపాయల వరకు అందిస్తున్నారు. కాంగ్రెస్ గెలవడం కోసం అనేక హామీలు ఇచ్చింది.. ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తా అన్నారు.. ఇచ్చారా అని ప్రశ్నించారు ఈటెల. లక్షరూపాయలతో పాటు కళ్యాణలక్ష్మికి తులం బంగారం ఇస్తా అన్నారు.. రైతుకు 15000 ఇచ్చారా? కేసీఆర్ కలక్ష రూపాయల రుణమాఫీ చెయ్యలేక పోయారు... మరి రేవంత్ 2 లక్షల రుణమాఫీ కోసం 34 వేల కోట్లు ఒకే సంవత్సరంలో ఇవ్వగలరా? జీరో కరెంటు బిల్లు హామీ అమలయ్యిందా? ఇవన్నీ అమలుచేయమంటే కేసీఆర్ చిప్ప చేతికిచ్చాడు అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు రేవంత్ మళ్ళీ కొత్త అవతారం ఎత్తారు. 17 సీట్లు గెలిపించండి అన్నీ అమలు చేస్తా అంటారు. మనం తెలంగాణలో గెలిపిస్తే 40 సీట్లున్న కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందా? మోకాలికి బోడగుండుకు ముడి పెట్టి మాట్లాడుతున్నారు. ఎంపీ ఎన్నికలకు రేవంత్ ఇచ్చిన హామీలకు ఏమన్నా సంబంధం ఉందా ? కాంగ్రెస్ కి ఓటు వేస్తే దాని విలవ జీరో అని మండిపడ్డారు ఈటెల. పేదవాళ్ల బ్రతుకులు మరింత బాగుపడాలంటే.. సుస్థిర పాలన కొనసాగాలంటే.. అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

## సమస్యలు పరిష్కరిస్తా

**మొదటి పేజి తరువాయి :** కారణంగా కాలనీలో ఉన్న అన్ని పైప్ లైన్స్ మొత్తం డ్యామేజ్ కావడం జరిగింది అని తెలిపారు.అలాగే మ్యాన్ హోల్స్ నందు మట్టి మొత్తం నిండిపోయి మ్యాన్ హోల్స్ మొత్తం ఓవర్ ఫ్లో కావడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే 20 సంవత్సరాల క్రితం 6 ఇంచుల పైప్ లైన్స్ వేయడం జరిగింది అని తెలిపారు.అట్టి పైప్ లైన్స్ అన్ని డ్యామేజ్ కావడం జరిగింది అని తెలిపారు. ఔట్ ఫ్లో లేని కారణంగా చాలా ఇబ్బందిగా ఉన్నది అని ఎగువ నుంచి దాదావు 600 కాలనీల నుంచి డ్రైనేజీ నీరు,వర్షపునీరు ఇక్కడ వచ్చి ఆగడం జరుగుతుంది అని తెలిపారు.కావున నూతన పైప్ లైన్స్ మరియు రోడ్ల నిర్మాణ పనులు చేయాలని కోరారు.దానికి స్పందించిన ఎంఎల్ఏ ఇప్పటికే చాలమార్లు అధికారులచే మాట్లాడడం జరిగింది అని తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ దృా ఎష్ట అధికారులు ఎన్నికల హడావుడిలో ఉండడం జరిగింది అని తెలిపారు. ఎన్నికల అనంతరం తప్పకుండా మీ యొక్క కాలనీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు నర్సింహాచారి, రవికాంత్ శర్మ,సుదర్శన్,గోపాల్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**మొదటి పేజి తరువాయి :**

కూడా కాంగ్రెస్ గెలుస్తుందని కూన శ్రీశైలం గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్ లకు సంబంధించి సంక్షేమ సంఘాలు, కులసంఘాల ఆత్మీయ సమావేశం కల్పనా సొసైటీ లోని గుజరాతి కమ్యూనిటీ హల్, సుచిత్ర టిఎన్ఆర్ గార్డెన్ లలో వేరు వేరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావ్ లతో కలిసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన మల్కాజ్గిరి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కుల సంఘాలు, సంక్షేమ సంఘాలను శ్రీశైలం గౌడ్ కోరారు. బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేసి ముఖ్యమంత్రికి మల్కాజ్ గిరి స్థానాన్ని కానుకగా ఇవ్వాలని కోరారు. అనంతరం పలువురు నాయకులు బీజేపీ నుండి కాంగ్రెస్ లో చేరగా, వారికి సునీతా మహేందర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్ లు పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్, నియోజకవర్గ కోఆర్డినేటర్ బండ్రు శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శిలు నర్సారెడ్డి భూపతి రెడ్డి, కందాడి జ్యోష్ణ శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మీ, డివిజన్ అధ్యక్షులు, ఇంచార్జులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్..ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మధముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హబ్సిగూడలో కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ , కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి , కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**మొదటి పేజి తరువాయి :**దాఖలైన నామినేషన్ల ను ఈ నెల 26న పరిశీలించడం (స్క్రూటినీ) జరుగుతుందని, నామినేషన్ల ఉపసంహరణకు 29వ తేదీ చివరి గడువు అని చెప్పారు. మే,13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుందని పేర్కొన్నారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్ లు దాఖలు చేయవచ్చని, అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తారని తెలిపారు. అభ్యర్థులు గరిష్టంగా రూ.95 లక్షల వరకు ఎన్నికల్లో ఖర్చు చేయవచ్చన్నారు. అభ్యర్థులు తమపై ఏవైనా క్రిమినల్ కేసులు ఉంటే వాటి వివరాలు తప్పనిసరిగా న్యూస్ పేపర్ న్యూస్ చానల్స్ ప్రచురితం చేయాలన్నారు. ఫిబ్రవరి 8, 2024న ప్రచురితమైన ఫైనల్ ఓటర్ జాబితా మేరకు జిల్లాలో మొత్తం 45,70,138 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 23,30,574 మంది పురుషులు, 22,39,240 మంది మహిళలు, 324 మంది థర్డ్ జండర్ ఉన్నారని తెలిపారు. సర్వీస్ ఓటర్లు 402 మంది, ఎన్నారై ఓటర్లు 846, పిడబ్ల్యుడి ఓటర్లు 22,995, 85 సంవత్సరాలు పైబడిన ఓటర్లు 36,664 మంది ఉన్నారని వివరించారు. ఈపీ రేషియో 759, జెండర్ రేషియో 961 గా వుందని, 18-19 సంవత్సరాల వయస్సు గల ఓటర్లు 65,595 మంది ఉన్నట్లు తెలిపారు. 23.01.2024 నుండి 15.4.2024 వరకు 3,10,979 క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్ వచ్చాయని, వాటిని ఏప్రిల్ 25 లోగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో 1675 లొకేషన్లలో 3986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈవీఎం డెమోనిస్ట్రే షన్ సెంటర్లను ఏర్పాటు చేసి ఈవీఎం, వీవీ ప్యాట్లపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా, ఎన్నికల నిర్వహణ సిబ్బందికి శిక్షణను ఇచ్చామని తెలిపారు.జిల్లాలో పట్టుకున్న నగదుకు సంబంధించి జిల్లా గ్రీవెన్స్ కమిటీలో ఆధారాలు అందజేసిన 24 గంటల్లో విడుదల చేస్తున్నామని, ఇప్పటివరకు మొత్తం 73 కేసులకు గానీ 2 కోట్ల 39 లక్షల 92 వేల 730 రూపాయలు విడుదల కోసం అభ్యర్థించగా అందులో 70 కేసులలో 1.70 కోట్ల రూపాయలు విడుదల చేసామని తెలిపారు. ఓటింగ్ శాతం పెరిగేలా విస్తృాఎతంగా వివిధ స్వీప్ కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రత్యేకించి ఓటర్లు ఓటు వేసేలా చైతన్య పరచడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. వీడియో క్యాంపెయిన్, ఇంటింటికి స్టిక్కర్ క్యాంపెయిన్ చేస్తున్నామని తెలిపారు. ఓటర్లను చైతన్య పరిచేలా రూపొందించిన 10 బెస్ట్ వీడియోలకు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని ఓటర్లను చైతన్య పరచడంలో భాగస్వాములను చేస్తున్నామని, ఎన్నికల రోజున లేబర్ అడ్డాల వద్ద ఉండే కూలీలు, కార్మికులు ఓటింగ్ లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పిడబ్ల్యుడి, ఉమెన్, యూత్, మోడల్ పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేస్తున్నట్లు, అదేవిధంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 23,500 మంది సిబ్బందిని నియమించారు శిక్షణ కార్యక్రమం సందర్భంగా అందులో పి ఓ, ఏపీవో లు 1700 మంది, మైక్రో అబ్జర్వర్లు 120 మంది, ఇతర పోలింగ్ సిబ్బంది రెండు వేల మంది శిక్షణకు హాజరు కాలేదని, వారికి రెండు సార్లు నోటీసులు ఇచ్చామని, వారిపై త్వరలో ఎఫ్ ఐ ఆర్ బుక్ చేయడంతో పాటు గాఇతర చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలు మరియు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలని, అదేవిధంగా మే 13న జరుగు పోలింగ్ ప్రక్రియలో జిల్లాలోని ప్రతి ఓటరు పాల్గొని ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ స్వీకరిస్తానని, సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో, అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి సిఇఓ రిటర్నింగ్ అధికారి గా వ్యవహరిస్తున్నారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఈ సమావేశంలో హైదరాబాద్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ అదనపు కలెక్టర్ మరియు సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎన్నికల అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న ధర్నా చౌక్‌లో అల్ బాక్ ఆర్గనైజేషన్ ముస్లిం నేతల నిరసన

## - మహమ్మద్ ప్రవక్త కుటుంబీకుల సమాధులను పునర్నిర్మించాలి -అల్ బాక్ ఆర్గనైజేషన్ ముస్లిం నేతల డిమాండ్.



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సౌదీలోని మదీనాలో ఉన్న అల్- బాకీ స్మశాన వాటికలో ధ్వంసమైన ప్రవక్త మహమ్మద్ కుటుంబానికి చెందిన సమాధులను సౌదీ ప్రభుత్వం వునర్నిర్మించాలని అల్ బాక్ ఆర్గనైజేషన్ ముస్లిం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అల్బాక్ ఆర్గనైజేషన్ ముస్లిం నేతలు మాట్లాడుతూ... ఈనెల 18న ఇందిరా పార్కులోని ధర్నా చౌక్ లో నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. సౌదీ అరేబియాలో ముస్లింలు వుణ్యక్షేత్రాలుగా భావించే అల్ బాకీ స్మశాన వాటికను ధ్వంసం చేసి 101 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం ఈ నిరసనలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. శత్రువుల చేతిలో ధ్వంసమైన పవిత్ర ప్రవక్త మహమ్మద్ కుటుంబానికి చెందిన అల్లుడు అలీ, కుమార్తె ఫాతిమాల సమాధుల ధ్వంసం ముస్లింల ఆత్మగౌరవానికి ముడిపడి ఉన్నదని అన్నారు. ఇది కేవలం సియా, సున్ని ముస్లింల సమస్య కాదని.. ఇది మానవ హక్కుల సమస్య అని వెల్లడించారు. ఈ అల్బకీ స్మశాన వాటికలో పవిత్ర ప్రవక్తకు చెందిన 7000 మంది సహచరులు ఖననం చేయబడ్డారని చెప్పారు. వెంటనే సౌదీ అరేబియా ప్రభుత్వం ఈ సమాధులను వునర్ నిర్మించాలని లేకుంటే అల్ బాక్ ఆర్గనైజేషన్ మరియు ఇతర సంస్థలు కలిసి నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఈ పవిత్ర సమాధుల నిర్మాణం కోసం భారత ప్రభుత్వం సౌదీ ప్రభుత్వంతో చర్చలు జరిపి వునర్నిర్మాణ పనులు జరిగే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసనలు ఈనెల 18న హైదరాబాద్, వాషింగ్టన్ డిసి, అమెరికాలలో చేపడుతున్నట్లు ముస్లిం నేతలు వివరించారు. ఈ నిరసనను తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు వచ్చి విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. ఈ సమావేశంలో షఫీక్ బెదర్, ఫిరాసత్ అలీ బక్రీ, సయ్యద్ అలీ హుస్సేన్ జైదీ , మీర్ రాజా అలీ సుహేల్, మౌలానా సయ్యద్ సియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 28 లక్షల 22 వేలు నగదు సీజ్

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వెల్లడి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృ ఎందాల ద్వారా సోమవారం ఉదయం 6 గంటల నుండి మంగళవారం ఉదయం ఆరు గంటల వరకు గడిచిన 24 గంటల వ్యవధిలో రూ. 28,22,000/- నగదు, 2,37,702/- రూపాయల విలువ గల ఇతర వస్తువులను, 69.03 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. నగదు, ఇతర వస్తువులపై 16 పిర్యాదులు రాగా వాటిని పరిశీలించి పరిష్కరించి నట్లు, 10 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. 76 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు వివరించారు.జిల్లాలో ఇప్పటి వరకు 14 కోట్ల 03 లక్షల 37 వేల 540 రూపాయల నగదు, ఒక కోటి 95 లక్షల 40 వేల 927 రూపాయల విలువ గల ఇతర వస్తువులు పట్టుకుని సీజ్ చేసినట్లు రోనాల్డ్ రోస్ తెలిపారు. 20,198.28 లీటర్ల మద్యం పట్టుకుని 177 కేసులు నమోదు చేసి 169 మందిని అరెస్ట్ చేశామని, నగదు ఇతర వస్తువులపై 364 ఫిర్యాదులు రాగా పరిశీలించి పరిష్కరించామని, 237 ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేశారని, 2787 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు.ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృఎందాల ద్వారా రూ. 3,00,25,720/-, పోలీస్, ఐటీ వారు రూ. 10,87,32,130/-, ఎస్ ఎస్ టీ బృఎందాల ద్వారా 15 లక్షల 79 వేల 690 రూపాయల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు.

# వాకీ టాకీ సొల్యూషన్స్ కోసం మోటరోలా సొల్యూషన్స్, ఆర్య ఓమ్నిటాక్‌తో ప్రత్యేక భాగస్వామ్యం



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: వూణే ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న ఆర్య ఓమ్నిటాక్, భారతదేశంలోని రెండు ప్రసిద్ధ వ్యాపార సంస్థలు, అరవింద్ లిమి టెడ్ జే ఎం బాక్సి గ్రూప్ మధ్య జాయింట్ వెంచర్, భారతదేశంలో ప్రొఫెషనల్ కమర్షియల్ రేడియోలను పంపిణీ చేయడానికి మోటరోలా సొల్యూషన్స్ తో ప్రత్యేక భాగస్వామ్యాన్ని పొందింది. ఈ సందర్భంగా ఆర్య ఓమ్నిటాక్ సిఇఒ పరేష్ శెట్టి మాట్లాడుతూ, మోటరోలా సొల్యూషన్స్తో మా నిరంతర భాగస్వామ్యాన్ని ప్రకటించడం పట్ల మేము సంతోషిస్తున్నాము, ఇది బ్రాండ్ కస్టమర్లతో సంవత్సరాలుగా మేము నిర్మించుకున్న నమ్మకాన్ని మరింత పటిష్టం చేసింది. ఈ ప్రత్యేకమైన భాగస్వామ్యం భారతదేశం లోని తరగతి ఉత్పత్తులలో ఉత్తమం గా విక్రయించే అవకాశాన్ని మాకు అందిస్తుంది. సాటిలేని కస్టమర్ అనుభవాలను అందించడంలో మా నిబద్ధత తిరుగులేనిది, ప్రతి పరస్పర చర్య శ్రేష్ఠత సంతృప్తి పట్ల మా అంకిత భావానికి అద్దం పడుతుందని నిర్ధారిస్తుంది అన్నారు. ఆర్య ఓమ్నిటాక్ మూడు వ్యాపార విభాగాలను నిర్వహిస్తోంది, అవి షేర్డ్ మొబైల్ రేడియో సేవలు (ఎస్ ఎమ్ ఆర్), జీపిఎస్-ఆధారిత ఫ్లీట్ ట్రాకింగ్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్, టోల్ హైవే ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్స్. ఈ సహకారం కింద, ఆర్య ఓమ్నిటాక్ ప్రత్యేకంగా మోటరోలా సొల్యూషన్స్ పోర్ట్ఫోలియో ఉత్పత్తులను పంపిణీ చేస్తుంది, అలాగే వేవ్ పిటీఎక్స అనుబంధిత సేవలను పంపిణీ చేయడం కొనసాగిస్తుంది. (పబ్లిక్ మొబైల్ రేడియో ట్రంకింగ్ సర్వీసెస్), (క్యాప్టివ్ మొబైల్ రేడియో ట్రంకింగ్ సర్వీసెస్) బ్రాడ్బ్యాండ్ వుష్-టు-టాక్ డివైజ్ల యొక్క ప్రముఖ ప్రొవైడర్, అహ్మదాబాద్, బెంగళూరు,చెన్నై,ఢిల్లీ, ఇండోర్, కోల్కతా, బరూచ్, నవీ ముంబై,గుర్గావ్, నోయిడా, ముంబై, వూణే, సూరత్, వడోదర, విశాఖపట్నం, హైదరాబాద్, కొచ్చి జైవూర్తో సహా 18 నగరాల్లో ఆర్య ఓమ్నీ టాక్ లైసెన్స్లను కలిగి ఉంది అన్నారు. నేటి వేగవంతమైన వ్యాపార వాతావరణంలో పనిచేసే సంస్థల కోసం ఈ రేడియోలు ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. వారు జట్ల మధ్య నిజ-సమయ, తక్షణ కమ్యూనికేషన్ను అనుమతిస్తారు, వేగవంతమైన వాతావరణంలో సమన్వయాన్ని మెరుగుపరుస్తారు. ఇది క్రాస్-ప్లాట్ఫారమ్ అనుకూలతను అనుమతిస్తుంది, వివిధ పరికరాలు ప్లాట్ఫారమ్లలో పని చేస్తుంది, కంపెనీలోని వివిధ బృఎందాలు పరికరాల మధ్య అతుకులు లేని కమ్యూనికేషన్ను నిర్ధారిస్తుంది. ఈ రేడియోలు వివిధ ప్రదేశాలు సౌకర్యాలలో విస్తరించి ఉన్న బృఎందాలను కలువుతాయి. ఇది ఇప్పటికే ఉన్న కమ్యూనికేషన్ సిస్టమ్లు సాధనాలతో ఏకీకృఎతం చేయగలదు, ప్రక్రియలను క్రమబద్ధీకరించడం కంపెనీలో మొత్తం కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. ఈ రేడియోలు సురక్షితమైన కమ్యూనికేషన్ ఛానెల్లను అందిస్తాయి, గోప్యత డేటా రక్షణ అత్యంత ముఖ్యమైన పరిశ్రమలకు కీలకం. ఇది అత్యవసర సమయాల్లో లేదా క్లిష్ట పరిస్థితుల్లో వేగవంతమైన ప్రతిస్పందనను అనుమతిస్తుంది, వేగవంతమైన నిర్ణయం తీసుకోవడం సంక్షోభ నిర్వహణ కోసం తక్షణ కమ్యూనికేషన్ను నిర్ధారిస్తుంది. ఈ సేవలు మునిసిపల్ కార్పొరేషన్లు, తయారీ, భద్రత, చమురు గ్యాస్, రవాణా లాజిస్టిక్స్, గిడ్డంగులు, విద్యా సంస్థలు, హాస్పిటాలిటీ, ఆసుపత్రులు, రాయబార కార్యాలయాలు, గనులు నిర్మాణం వంటి ముఖ్యమైన రంగాలను అందిస్తాయి.

# ఫార్ములా ఈ వరల్డ్ చాంపియన్ షిప్ పోటీలో విజేతగా వెర్లీన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మిసానో ఇ-ప్రిక్స్లో ఏబీబీ ఎఫ్ ఐఏ ఫార్ములా ఈ ప్రపంచ ఛాంపియన్షిప్ రౌండ్ 7లో పాస్కల్ వెర్లీన్ విజయం సాధించారు. వెర్లీన్ యొక్క ఆరవ ఫార్ములా ఈ కెరీర్ లో ఆలివర్ రోలాండ్ యొక్క చివరి ల్యాప్ ఎనర్జీ మేనేజ్మెంట్ ను అనుసరించి, టీఏజీ హ్యూయర్ ఫోర్స్ చే విజయాన్ని నమోదు చేశారు. ఈ పోటీల్లో ప్రస్తుత ఛాంపియన్ జేక్ డెన్నిస్ ఆండ్రెట్టి ఫార్ములా ఈ టీమ్కు రెండవ స్థానాన్ని పొందగా, జాగ్వార్ టీసీఎస్ రేసింగ్కు చెందిన నిక్ కాసిడీ మూడవ స్థానంలో నిలిచారు. ఈ విజయం వెర్లీన్ ను డెన్నిస్తో డ్రైవర్స్ స్టాండింగ్లలో అగ్రస్థానంలో ఉంచింది. జాగ్వార్ టీసీఎస్ రేసింగ్ జట్ల పట్టికలో ముందుంది. మిసానో ఇ-ప్రిక్స్లో జరిగిన మరో నాటకీయ సంఘటనలో, ట్యాగ్ హ్యూయర్ పోర్స్చే ఫార్ములా ఈ టీమ్కు చెందిన పాస్కల్ వెర్లీన్ ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్షిప్లో రౌండ్ 7 కోసం తీవ్రమైన పోరాటం తర్వాత విజయం సాధించారు. రేసు చివరి క్షణాల్లో ఒలివర్ రోలాండ్ వెనుకబడగా తర్వాత వెర్లీన్ యొక్క స్థిరమైన ప్రదర్శన అతనిని విజయం దిశగా నడిపించింది. రేసు పూర్తి అయిన తరువాత ఫార్ములా ఈ టీమ్, ట్యాగ్ హ్యూయర్ పోర్స్చే నంబర్ 94 కి చెందిన పాస్కల్ వెర్లీన్, ఆండ్రెట్టి నెంబర్ ఒన్ జేక్ డెన్నిస్, జాగ్వార్ టీసీఎస్ రేసింగ్ నెంబర్ 37 నిక్ కాసిడీ లు రేసులో తమ పాత్ర, ప్రభావిత అంశాలు గురించి వివరించారు. కాగా ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ ప్రపంచ ఛాంపియన్షిప్లో తదుపరి రేసు 2024 మొనాకో ఈ ప్రిక్స్ యొక్క రౌండ్ 8 ఏప్రిల్ 27వ తేదీన జరగనుంది.

# రానున్న మాన్సూన్ సీజన్‌కు ముందస్తు పటిష్టమైన చర్యలు చేపట్టాలి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి ):రానున్న వర్షాకాలంలో హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక తో పూర్తిస్థాయిలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, వాటర్ వర్క్స్ ఎం.డి సుదర్శన్ రెడ్డి తో కలిసి జిహెచ్ఎంసి పరిధిలో మాన్సూన్ ముందస్తు ఏర్పాట్ల పై ఈ.ఎన్.సి, జోనల్ కమిషనర్ లు, యస్ ఈ లు, తదితరులతో సమీక్షించారు.ఈ సందర్భంగా దాన కిషోర్ మాట్లాడుతూ... వర్షాకాలం లో భారీ వర్షాలు, వరదలతో నగర వాసులకు ఎలాంటి ఇబ్బందులు, నష్టం వాటిల్లకుండా ముందస్తు ప్రణాళిక తో పూర్తి పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డి.ఆర్.ఎఫ్) అన్నివేళలా అప్రమత్తమై సిద్ధంగా ఉండాలన్నారు. ఫైర్, వాటర్, జిహెచ్ఎంసి, పోలీస్ తదితర శాఖలన్నీ కలిసి మే నెల చివరి వారంలో గాని, జూన్ మొదటి వారం లోగా మాక్ డ్రిల్ ఏర్పాటు చేయాలని, ఫ్లడ్స్ వచ్చినప్పుడు ఏ విధంగా సంసిద్ధంగా ఉండాలన్న దానిపై చేసి చూపాలని, ఏదైనా ఆపద సంభవిస్తే ఆయా అధికారులు వచ్చి అండగా ఉంటారన్న నమ్మకం ప్రజలకు కల్పించాలన్నారు.రెగ్యులర్ వూడిక తీత ( డిసిల్టింగ్) పనులు ప్రజలకు అవగాహన కోసం ఎగ్జిబిషన్ పెట్టాలని, వరద ముంపు కోసం చేపట్టిన పనులు 52 శాతం పూర్తనవని, మిగిలిన అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి పరిధిలో 125 వాటర్ లాగిన్ లొకేషన్స్ గుర్తించారని, 22 లొకేషన్స్ లో సమస్యలను శాశ్వతంగా పరిష్కరించారని,40 లొకేషన్ లలో ఉన్నయుద్ధ ప్రాతిపదికన తొలగించుటకు పర్సనల్ గా వెళ్లి పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని, మిగతా లొకేషన్లలో కూడా వాటర్ నిల్వ కుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ ఈ లకు సూచించారు. కల్వర్టుల ను శుభ్రం చేయించాలని కల్వర్టు లా వద్ద ఇతర యుటిలిటీ లను తొలగించేందుకు , ప్లాన్ చేయాలన్నారు. జూన్ ఫస్ట్ వీక్ లోగా నాలా లన్నింటిని శుభ్రం చేసుకోవాలన్నారు. 1304 కి.మీ.పొడవు నాలాలు వున్నాయని, నాల లో అవాంచనీయ సంఘటనలు జరగ కుండా భద్రత చర్యలో బాగంగా నాల ఆడిట్ చర్యలు సకాలంలో పూర్తి చేయాలన్నారు , ప్రజలు నాళాలలో చెత్త వేస్తున్నారని, నాలాలలో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించాలన్నారు. అక్కడ చిన్న చిన్న చెత్త డబ్బాలు ఏర్పాటు చేసి, చెత్త సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల కోసం చేపడుతున్న మాన్ సూన్ ప్రిపేర్డ్ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరారు. క్రమం తప్పకుండా చేసిన పనులు, జరుగుతున్న పనుల ప్రజలకు తెలియజేయాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.అంతకు ముందు జోన్ వారీగా చేపట్టిన పనులు, మాన్సూన్ యాక్షన్ ప్లాన్ సంసిద్ధత పై ఆయా జోనల్ అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీ కి వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో . ఈ యెన్ సి జియా ఉద్దీన్, .. జోనల్ కమిషనర్లు రవి కిరణ్ , బోర్కాడే హేమంత్ సహదేవ్ రావు, స్నేహ శబరుష్, అభిలాష అభినవ్, పంకజ వెంకన్న, . సి ఈ లు దేవానంద్, కిషన్ లేక్స్ యస్ ఈ ఆనంద్, జోనల్ యస్ ఈ లు అశోక్ రెడ్డి, చిన్న రెడ్డి, అనిల్ రాజ్, తదితరులు పాల్గన్నారు.

### ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్

# ఎగ్జామ్‌లో సత్తా చాటిన అబ్దుల్లాపూర్ మెట్ శ్రీ చైతన్య సంస్థ











హైదరాబాద్, మేజర్‌న్యూస్: స్థానిక అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో మొదటి సంవత్సరంలోనే ఎన్నో బహుమతులు గెలుచుకొని విద్యార్థులు తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ.జీ.ఎం ఖాసిం అలీ గారు, కో–ఆర్డినేటర్ రమేష్ , ప్రైమరీ కో–ఆర్డినేటర్ తులసి గారు, ప్రీ– ప్రైమరీ కో–ఆర్డినేటర్ మహాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తే వాళ్ళలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చు అలాంటి వాటిలో మన శ్రీ చైతన్య సంస్థలు ముందు స్థానంలో ఉండి జాతీయ స్థాయి పోటీలలో ఘన విజయాలు మరెన్నో సాధిస్తుంది. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఏదో ఒక టాలెంట్‌తో ఉంటారని వాళ్ళలో నైపుణ్యాన్ని బయటకు తీయాలని ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. జాతీయ స్థాయిలో బహుమతులు గెలుచుకోవడం ఎంతో సంతోషమని విద్యార్థులను ఎంతో అభినందించారు ఇలాంటి మరెన్నో కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లపాటి శ్రీధర్,చైర్‌పర్సన్ శ్రీవిద్య, యాజమాన్యాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ నాగరాజు, డీన్ శ్రీకాంత్ మాట్లాడుతూ మన శ్రీ చైతన్య సంస్థలో ఇలాంటి గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రీయ, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మంచి కీర్తి ప్రతిష్ఠలు తేవాలని కోరారు. ఈ పోటీలో మన అబ్దుల్లాపూర్‌మెట్ బ్రాంచ్ నుండి ఎంపికైన విద్యార్థులు రెండవ బహుమతి జి. బాల త్రిపుర సుందరి ఏడవ తరగతి నుండి రూ. 8000 ఖరీదైన స్మార్ట్ వాచ్, మూడవ బహుమతి యస్.సూర్య నాగసాయి నాలుగవ తరగతి నుండి రూ. 6000 ఖరీదైన స్మార్ట్ వాచ్, ఐదవ బహుమతి జే.అఖిలేష్ మూడవ తరగతి నుండి రూ. 1500 లంచ్ బాక్స్, స్పెషల్ ప్రైస్ బి.ప్రణవి ఒకటవ తరగతి నుండి, రెండవ తరగతి నుండి డి. జయశ్రీ, మరియు కన్సోలేషన్ ప్రైస్ ,7 పెన్సిల్ బాక్స్, 17 హాలో గ్రాఫిక్ పౌచెస్, 3 జామెంట్రీ బాక్స్, 43 గోల్డ్ మెడల్స్, 108 మెరిట్ సర్టిఫికెట్స్‌తో మొదటి సంవత్సరంలోనే ఎన్నో బహుమతులు గెలుచుకున్న మన శ్రీ చైతన్య విద్యార్థులు. ఇలాంటి అవకాశాలు మరెక్కడ లేవని మన సంస్థ మనకెన్నో అందజేస్తుందని ప్రిన్సిపల్ డాక్టర్ నాగరాజు, డీన్ శ్రీకాంత్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జ్ అనూష ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ మనీషా ఒలంపియాడ్ ఇంచార్జ్ స్వప్న, టీచర్లు పల్లవి, అతీయ బేగం, అనుష, కోటేశ్వరి, శ్రీలత ,కీర్తి, విశాలి, సురేఖ, రాజశ్రీ, నాగేశ్వరి, వర్ష, జ్యోతి, జయప్రద, అకౌంటెంట్ స్వాతి, క్యాంపస్ ఇంచార్జ్ హరిబాబు, పి.ఇ.టి నరేష్, కరాటే మాస్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పనకు కృషి : కార్పొరేటర్ శ్రీనివాసరావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్,: హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాం నగర్, కృష్ణవేణి కాలనీ లో చేపడుతున్న మంజీర పైప్ లైన్ వాల్వు మరమ్మత్తు పనులను, కాలనీలో నెలకొన్న మంచి నీటి సమస్యను కాలనీ వాసులతో కలసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన మరమత్తు పనులు పూర్తి చేసి నీటి సరఫరా కి ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని కోరారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంకా ఎక్కడైనా లీకేజ్ అయ్యే పరిస్థితి ఉన్న పైప్ లైన్ లను గుర్తించి లీకేజీ మళ్ళీ సంభవించకుండా వాటిని కూడా సరిచేయాలని సూచించారు. డివిజన్ లో ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా కిందిస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అధికారులకు కార్పొరెటర్ నార్నె శ్రీనివాస రావు సూచించారు. అదేవిధంగా ప్రతి కాలనీ, బస్తీలలో పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తానని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మీ కాలనీ లలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నన్ను కానీ, కార్పొరేటర్ కార్యాలయాన్ని కానీ సంప్రదించాలని తెలియజేసారు.



ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శేఖర్, కుమార్ యాదవ్, ఉపేందర్, వెంకటేష్, నరేందర్, ధనుంజయ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని గెలిపించుకుందాం - మోడీని మరోసారి ప్రధానిని చేద్దాం

### బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని బిఎన్‌రెడ్డనగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బిఎన్‌రెడ్డినగర్‌లోని కార్పోరేటర్ కార్యాలయంలో బిజెపి బూత్ ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు సమావేశం జరిగింది. సమావేశానికి బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షులు కొంతం నవకిషోర్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావులు పాల్గొన్న సమావేశంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో బిజెపి అభ్యర్ధిని గెలిపించుకోవడానికి కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. బూత్ లవారిగా ఇంటింటికి తిరిగి ప్రజా సంక్షేమం కోసం ప్రధాని మోఢీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. దేశం అభివృద్ధి చేందాలన్నా ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న మోడీ సర్కార్ మరోసారి అధికారంలోకి రావాలని కోరారు. సామ రంగారెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రతి ఇంటికి బిజెపి కార్యకర్తలు వెళ్లి మోఢీ అభివృద్ధిని వివరించాలన్నారు.

## జలమండలి ఉన్నతాధికారులతో ఎండీ టెలీ కాన్ఫరెన్స్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి ఉన్నతాధికారులతో ఎండీ సుదర్శన్ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కాన్ఫరెన్స్ లో డివిజన్ల వారీగా ట్యాంకర్ల బుకింగ్స్, డెలివరీ, పెండెన్సీ, పర్యవేక్షణ, అదనపు ట్యాంకర్లు, రోజువారీ, రాత్ర వేళల్లో సరఫరా చేసే ట్రిప్పులు, నీటిసరఫరా, అదనపు జలాల కేటాయింపు తదితర అంశాలపై ఎండీ సమీక్షించారు. డివిజన్ల వారీగా వివరాల్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్యాంకర్ ట్రిప్పులు, నీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యల గురించి ఆరా తీశారు. నీటి సరఫరా, లో ప్రెజర్ సమస్యలు ఎప్పటి కప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. ట్యాంకర్ డెలివరీలో ఆలస్యం లేకుండా చూడాలని.. ఒకవేళ ఆలస్యమైతే వినియోగదారులకు సందేశం పంపించాలన్నారు. అంతకు ముందు నారాయణగూడ, చిలకల గూడలో ఉన్న ఫిల్లింగ్ స్టేషన్స్ పరిశీలించారు. లాగ్ బుక్స్, నీటి సరఫరా వివరాల్ని అడిగి తెలుసుకున్నారు.

# శ్రీరస్తు...శుభమస్తు... అవిఘ్నమస్తు..

### శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవాలు నేడు

నల్లకుంట, మేజర్ న్యూస్: న్యూ నల్లకుంట లోని శ్రీ సీతారామాంజనేయ సరస్వతీ దేవాలయంలో బుధవారం ఉదయం 10గంటల 30నిమిషాలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంను ఘనంగా నిర్వహించానున్నట్లు దేవాలయ ప్రదాన అర్చకులు అప్పారావు తెలిపారు.బాగ్ అంబరపేటలోని శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ దేవాలయంలో బుధవారం ఉదయం 9గంటల 15నిమిషాలకు శ్రీ సీతారాముల దివ్య కల్యాణ మహోత్సవంను వైభవంగా నిర్వహించానున్నట్లు దేవాలయ ప్రదాన కార్యదర్శి పి.వి.సాయి మేజర్ న్యూస్ కు తెలిపారు.నల్లకుంటలోని శంకరమఠంలో బుధవారం ఉదయం 9గంటల 30నిమషాలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంను వైభవంగా నిర్వహించానున్నట్లు శంకరమఠం బ్రాంచ్ హెడ్ కృష్ణా రావు తెలిపారు.

# సర్వమానవాళికి శ్రీరాముడు ఆదర్శప్రాయుడు : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : సర్వమానవాళికి శ్రీరాముడు ఆదర్శప్రాయుడని, కష్టాలలో మనోనిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి శ్రీరాముడు విజయం సాధించారని ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ నూతన ఉత్సాహంతో తమ గమ్యం వైపు అడుగులు వేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసి పలు శుభకార్యాలు, ఉత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ఆలయాలలో జరగబోయే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించాలన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## రాగిడి రజనీరెడ్డి





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మేజార్టీతో గెలిపించాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనిరెడ్డి, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ఆపార్టీ అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం అధ్యక్షులు కొండల్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనిరెడ్డి మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రాగిడి రజనీరెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ది సాధ్యమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల వలన పేదలకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు. మల్కాజ్‌గిరి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తే ఈనియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతారని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మహిళలను కోరారు. మహిళలందరూ గడపగడపకు తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్ మేక లలితయాదవ్, ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ హైమద్ పాషా, నాయకులు సిద్దులు, రమేష్, మహేందర్‌యాదవ్, ముక్కర సతీష్, కోమురయ్య, మల్లారెడ్డి, పుజారి రాజు, బీఆర్ఎస్ మహిళాధ్యక్షురాలు గున్నా సంధ్యా, మంజుల, లక్ష్మి, జనలక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీతాఫల్‌మండి బీజేపీ బూత్ కమిటీ సమావేశాలు..

### ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫలమండి డివిజన్ అన్న నగర్ నందు పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి గెలుపుకోసం బూత్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి మాట్లాడుతూ కిషన్ రెడ్డి గెలుపు తథ్యం అని దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న కిషన్ రెడ్డిని అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని దేశ ప్రగతికి సహకరించాలని తెలిపారు. ఇంటింటికి తిరిగి బీజేపీ ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించి ఓటు అడగాలని తెలిపారు. కరోనా కష్ట కాలం నుంచి ఇప్పటివరకు ప్రజలను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని అవినీతి అక్రమాల టిఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందేనని ప్రజలందరూ ముచ్చటగా మూడోసారి నరేంద్రమోడీ ని గెలిపించి, స్థానిక పార్లమెంటు సభ్యుడు కిషన్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కటకం శోభారాణి అధ్యక్షత వహించగా అంబాల రాజు, ఇ.ఎల్. ప్రతాప్ కుమార్, పవన్ కుమార్, సురేష్, వెంకటేశ్వర్లు, నాగశిరోమని తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వమే : వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ , ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన నరేంద్ర మోదీ ప్రభుత్వమే మరోసారి అధికారంలోకి వస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మంగళవారం బాలాజీనగర్ డివిజన్ లో 2వ రోజు ప్రసన్న వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఘర్ ఘర్ పే భాజాపా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికులను కలుస్తూ.. ఇంటింటికీ కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ మల్కాజిగిరి ఎంపీ గా ఈటెల రాజేందర్ ని ఎందుకు ఎన్నుకోవాలో వివరిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు. ప్రజానాయకుడు ఈటెల రాజేందర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నరేంద్ర మోదీ గ్యారెంటీ ఈటెల షూరిటీ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కో కన్వీనర్ పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, జిల్లా సెక్రటరీ శైలేష్, డివిజన్ అధ్యక్షులు వినోద్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ కొడిచెర్ల వినోద్, శ్రీనివాస్ చారి, మహిళా మోర్చా అధ్యక్షకురాలు జ్యోతి, జిల్లా కార్యవర్గ సభ్యులు సోమశేఖర్ రెడ్డి, రేణుక, సుధారవి, జగదీష్, సూరిబాబు, రేణుక తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని కమలమ్మ కాలనీలో శ్రీశ్రీశ్రీ అభయ వీరాంజనేయ స్వామి వర సిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్యఅతిగా డివిజిన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డి.వి.జి ట్రస్ట్ ద్వారా దేవాలయానికి 21000/- రూపాయలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో పాండుగౌడ్, రాజు పటేల్, కృష్ణారావు, మల్లేష్, మురళి, శంకర్ రావు, ఉమామహేశ్వరరావు, శంకర్ గౌడ్, పద్మయ్య పాల్గొన్నారు.

# కృష్ణాదిశేషుకు ప్రతిష్ఠాత్మకమైన దాసరి ఫిలిం అవార్డు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రతిష్టాత్మకమైన దాసరి ఫిలిం అవార్డు 2024 ను ప్రముఖ వాస్తు నిపుణులు, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు పెంటపాటి కృష్ణాదిశేష అందుకోనున్నారు. సుప్రసిద్ధ దర్శకులైన దాసరి నారాయణరావు పుట్టిన రోజు సందర్భంగా మే 1వ తేదీన ప్రసాద్ ల్యాబ్స్ జూబ్లి హిల్స్ లో జరిగే కార్యక్రమంలో సినామా సేవా కళా రంగాల్లో ప్రతిభ గల వారికి తెలుగు ఫిలిం ఛాంబర్ తెలుగు దర్శకుల సంఘం, తెలుగు నిర్మాతల మండలి సౌజన్యంతో ప్రముఖ దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ, రేలంగి నరసింహారావు సినిమా క్రిటిక్స్ దాసరి రఘు, ప్రభు, నిర్మాతలు సి. కల్యాణ్, దాసరి అరుణ్‌కుమార్ తదితరుల ఆధ్వర్యంలో అవార్డులతో సత్కరిస్తారని కృష్ణాదిశేష తెలిపారు.

## ఘనంగా నారాయణ ఈకేపీ బ్రాంచ్‌లో శ్రీరామనవమి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :భాగ్యనగర్ కాలనీ లోని నారాయణ ఈకేపీ బ్రాంచ్ లో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ప్రాచ్చాత్య దుస్తులు ధరించి రాముడు, సీత, లక్ష్మణ, హనుమంతుని వేషధారణతో అలరించారు.పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ పిల్లలకు చిన్ననాటి నుండే మన సంస్కృతి, సాంప్రదాయాలు నేర్పడం వల్ల వారి జీవితంలో ఎదుగుదలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.శ్రీరామ నవమి విశిష్టతను పిల్లలకు నేర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజిఎం వేణు గోపాల్, ప్రిన్సిపల్ లక్ష్మి సుజాత, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి కుమారి ,టీచర్స్ పాల్గొన్నారు.

# శ్రీ రాముడి కళ్యాణం చేయించినా, చూసినా సకల శుభాలు కలుగుతాయి

**- ప్రజలకు శ్రీ రామ నవమి శుభాకాంక్షలు**

**- అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅయోధ్య బాల రాముడి ఆశీస్సులు, ప్రజల అండదండలతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి ప్రధాన మంత్రి కావాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆకాంక్షించారు. బుధవారం శ్రీ రామ నవమిని పురస్కరించుకొని ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అయోధ్య రాముడి దయతో దేశ ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, దేశం సుభిక్షంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దశావతరాల్లో శ్రీ మహా విష్ణువు యొక్క ఏడవ అవతారంగా, రావణ సంహరనార్థమై శ్రీ రాముడు వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం శ్రీ రాముడు జన్మించాడని, శ్రీ రాముడి జన్మదినాన్ని ప్రజలు పండగగా జరుపుకుంటారని ఈ సందర్భంగా జగన్నాదం శ్రీ రామ నవమి విశిష్టతను వివరించారు. శ్రీ రామ నవమి రోజున సీతారామ కళ్యాణం జరిపించినా, చూసినా సకల శుభాలు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయని తెలిపారు.

# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 అసోసియేషన్ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీలో ఉన్న త్రాగునీరు సీసీ రోడ్ల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మనందరం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, బి.వెంకటేష్ గౌడ్, సంపత్ రెడ్డి, కృష్ణగౌడ్, నరసింగరావు, రఘు, రామ్ రెడ్డి, సోమయ్య గౌడ్, నరసింహ రెడ్డి, మనోహర్ రెడ్డి, వెంకటస్వామి, ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# 23 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ : నేడు ప్రకటించిన యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ 2023 ఫలితాలలో, హైదరాబాద్ లో అశోక్ నగర్ లోని రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ, విద్యార్థులు 23 కి పైగా ఆల్ ఇండియా సర్వీసులు సాధించి విజయ పరంపర కొనసాగించారు. 2021 ఫలితాల్లో 6 విద్యార్థులు, 2022 ఫలితాల్లో 15 మంది విద్యార్థులు నేటి 2023 ఫలితాల్లో 23 కి పైగా మంది విద్యార్థులు అకాడమీ నుండి సర్వీసులు సాధించడం చాలా సంతోషంగా, స్ఫూర్తిదాయకంగా ఉందని అకాడమీ డైరెక్టర్స్ డాక్టర్ గడియారం వివేకానంద, శ్రీ రామ్ ముప్పాళ్ళ, మరియు సి ఎల్ న్ ధవేజీ తెలిపారు. పత్రికా సమావేశం లో రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ నుండి దోనూరు అనన్య రెడ్డి (ఏఐఆర్-3) , నందల సాయికిరణ్ ( ఏఐఆర్27), బెంజో ప్ జోస్ ( ఏఐఆర్-59), రావుల జయసింహ రెడ్డి (డి దోనూరు అనన్య రెడ్డి (ఏఐఆర్-3) , నందల సాయికిరణ్ ( ఏఐఆర్27), బెంజో ప్ జోస్ ( ఏఐఆర్-104), అశ్విన్ మని దీప్ కాకుమాను ( ఏఐఆర్-148), సుషీర్ శ్రీకృష్ణ ( ఏఐఆర్-155), వినీత్ లోహిదక్షన్ ( ఏఐఆర్-169), పెంకీసు ధీరజ్ రెడ్డి ( ఏఐఆర్-173), బి సహరిత ( ఏఐఆర్-217), బన్న వెంకటేష్ ( ఏఐఆర్-467), కే శ్రీనివాసులు ( ఏఐఆర్-526), కొయ్యడ ప్రణయ్ కుమార్ ( ఏఐఆర్-554), మర్రిపాటి నాగ భరత్ (డి దోనూరు అనన్య రెడ్డి (ఏఐఆర్-3) , నందల సాయికిరణ్ ( ఏఐఆర్27), బెంజో ప్ జోస్ ( ఏఐఆర్-580), పోటువు రెడ్డి భార్గవ్ ( ఏఐఆర్-590), కె అర్పిత ( ఏఐఆర్-639), చౌహన్ రాజ్ కుమార్ ( ఏఐఆర్-703), గాదె శ్వేత ( ఏఐఆర్711), కొలనుపాక సహన ( ఏఐఆర్-739), ఆధ సందీప్ కుమార్ ( ఏఐఆర్-830), కే శశికాంత్ ( ఏఐఆర్-891), అనుప్రియ నినావత్ ( ఏఐఆర్914), రావూరి సాయి అలేఖ్య ( ఏఐఆర్-938) మరియు జటోత్ శ్రావతి ( ఏఐఆర్ ఏఐఆర్985) లతో కలిపి మొత్తంగా 23 మంది ర్యాంకులు సాధించారు 2030 నాటికి 100 మంది ఐఏఎస్ మరియు 100 మంది ఐపీఎస్ లను దేశానికి అందించడమే అకాడమీ లక్ష్యంగా పెట్టుకుందని ఆ దిశగా ఈ ఫలితాలు ఉండటం ఆనందాన్ని ఇస్తుందని, 2014లో విజేతగా నిలిచి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ సాధించిన అకాడమీ చీఫ్ మెంటర్ డాక్టర్ గడియారం వివేకానంద తెలిపారు....

# ధర్మ బద్ధమైన జీవితానికి నిలువెత్తు రూపం శ్రీరాముడు : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : ధర్మ బద్ధమైన జీవితానికి నిలువెత్తు రూపం శ్రీరాముడని, మనిషి ఇలా బతకాలి అంటూ ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపాడు కాబట్టే శ్రీరాముడిని అందరూ పురుషోత్తముడని పిలిచారని, సర్వోన్నతమైన ఆదర్శాలకు నిలువెత్తు రూపం శ్రీరాముడని, శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీరామ నవమి వేడుకలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించారు.



# నాలుగు నెలల శిశువుకు అత్యంత క్లిష్టమైన ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స



హైదరాబాద్ మేజర్ న్యూస్ : అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ , వైద్యపరంగా ఒక అద్భుతమైన విజయాన్ని సాధించింది. కేవలం నాలుగు ( 4 ) నెలల వయసున్న శిశువుకు సంక్లిష్టమైన ఊపిరితిత్తుల శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ఈ మహాద్భుతాన్ని ఆవిష్కరించింది. అంకుర హాస్పిటల్ యొక్క బంజారాహిల్స్ బ్రాంచ్లో పీడియాట్రిక్ సర్జరీ బృందం ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. గర్భంలో ఉండగానే , పుట్టుకతో వచ్చే పల్మనరీ ఎయిర్వే మాల్ఫార్మేషన్తో సమస్యతో బాధపడుతున్న శిశువులకు ఎదుగుదల సమస్యలు రావడం తో పాటుగా, శిశువు అభివృద్ధిని ప్రభావితం చేసే సంభావ్య సమస్యలు కూడా రావచ్చు. అలాగే భవిష్యత్తులో క్యాన్సర్ అభివృద్ధి ముప్పును నివారించడానికి తక్షణ జోక్యం అవసరం.అని పీడియాట్రిక్ సర్జరీ మరియు పీడియాట్రిక్ యూరాలజీ యొక్క చీఫ్ సర్జన్ డాక్టర్ వివిఎస్ చంద్రశేఖరం అన్నారు థొరాకోస్కోపిక్ లోబెక్టమీతో సహా అధునాతన సాంకేతికతలను ఉపయోగించి, శస్త్రచికిత్స నిపుణులు అతి తక్కువ కోత పద్ధతుల ద్వారా ఊపిరితిత్తులలో వ్యాధి భాగాన్ని విజయవంతంగా తొలగించారు. ఇలాంటి దురదృష్టకర సమస్యల నుండి పిల్లలను రక్షించడంలో సకాలంలో గుర్తింపు మరియు జోక్యం చాలా ముఖ్యమైనవి అని అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ కి చెందిన పీడియాట్రిక్ సర్జరీ మరియు పీడియాట్రిక్ యూరాలజీ చీఫ్ సర్జన్ డాక్టర్ వివిఎస్ చంద్రశేఖరం అన్నారు. ఊపిరితిత్తులలో పుట్టుకతో వచ్చే క్రమరాహిత్యాలు 1 లక్ష మంది శిశువులలో 30-42 మందిలో కనిపించే అరుదైన అంశం. ఈ సమస్యలను సకాలంలో గుర్తించడం వల్ల పెద్దయ్యాక వినాశకరమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు మరియు క్యాన్సర్ల నుండి పిల్లలను రక్షించవచ్చు . వారు ఆరోగ్యకరమైన వ్యక్తులుగా ఎదగడంలో సహాయపడుతుంది. అని అన్నారు.

# సంక్షేమ, కుల సంఘాల ఆత్మీయ సమ్మేళన సభలో పాల్గొన్న పట్నం సునీత మహేందర్ రెడ్డి

జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ లో గల టిఎన్ఆర్ గార్డెన్స్ లో అలాగే 131 కుత్బుల్లాపూర్ డివిజన్, 129 సూరారం డివిజన్, 130 సుభాష్ నగర్ డివిజన్ లలో సంక్షేమ, కుల సంఘాల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్గా పది సంవత్సరాలు మీకు సేవలు అందించిన అనుభవం ఉందన్నారు. నేను మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీయొక్క సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నేను లోకల్ కాదు అని ప్రతిపక్ష పార్టీల వారు అంటున్నారు. అసలు వారు నాన్ లోకల్ ఒకరేమో కరీంనగర్ నుంచి మరొకరేమో వరంగల్ నుంచి వచ్చారన్నారు. తనను గెలిపిస్తే అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందిస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కోఆర్డినేటర్ శోభారాణి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, టి పి సి సి కార్యదర్శులు జోష్ణ శివారెడ్డి, భూపతిరెడ్డి, వునారెడ్డి, మేడ్చల్




జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి 132 జీడిమెట్ల డివిజన్ మహిళాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగలక్ష్మి, 132 జీడిమెట్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేకు శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఆవిర జేమ్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరిగే బాలప్ప, సంతోష్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు యం.డి. రషీద్, గార శ్రీనివాస్, బిజిలి కృష్ణ, నక్క ప్రకాష్, లక్ష్మి, సుజాత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జై శ్రీరామ్ అవార్డ్స్ ప్రదానం




రాగా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ రంజని ఆధ్వర్యం లో జై శ్రీరామ్ అవార్డ్స త్యాగరాయ గానసభలో ప్రధానం చేశారు.ఇది సంస్థ 11వ ఈవెంట్.గోవర్ధన్ అడ్వకేట్ కేంద్రీయ విద్యాలయం బేగంపేట ప్రిన్సిపాల్ శంకర్ కేంద్రీయ విద్యాలయం భువనగిరి ప్రిన్సిపాల కీవీ చంద్రమౌళి ధరణి కమ్యూనికేషన్స్ హేమప్రసాద్ అతిథులుగా పాల్గొన్నారు.కీర్తన యశస్వీ సరితా పవన్ పాల్గొన్నారు.శ్రీరామ నవమి ని పురస్కరించుకుని ఈ కార్య క్రమం జరిగింది./ ముషీరాబాద్ మేజర్ న్యూస్

## 20న సింగపూర్‌లో అంతర్జాతీయ మహిళా సదస్సు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :యునైటెడ్ నేషన్స్, యునిసెఫ్, యునెస్కో సహకారంతో ఇంటిగ్రేటెడ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ (ఐఆర్డిఎ) సింగపూర్ లో అంతర్జాతీయ మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు పి. వినయ్ కుమార్ తెలిపారు. ఇండియా నుంచి పలువురు మహిళా ప్రముఖులు పాల్గొంటున్నారని వివరించారు. తెలుగు రాష్ట్రాల నుంచి ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణులు డా. వనజా ఉదయ్, డా. వి. వినీల రావు, ఫిల్మ్ మేకర్ రుబీనా పర్వీన్,, సరిత మన్నెం, సీనియర్ పాత్రికేయులు డా. మహ్మద్ రఫీ, డా. వినయ్ సరికొండ, మణిపూర్ నుంచి డా. రాహౌమి రాబిన్ హెమి, ఢిల్లీ నుంచి డా. గీతా బోరా, బెంగళూరు నుంచి డా. సయ్యద్ రఫీ, నెల్లూరు నుంచి సామాజికవేత్త కె. రత్నం తదితరులు యునైటెడ్ నేషన్స్ లక్ష్యాలపై పత్ర సమర్పణ చేయనున్నారని, కళ పత్రిక మీడియా పార్టనర్ గా వ్యవహరిస్తున్నదని పి. వినయ్ కుమార్ తెలిపారు.

## 'సీఎస్‌బీ'లో సివిల్స్ విజేతల సందడి...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ లో సివిల్స్ లో మంచి ర్యాంకులు సాధించారు. ఈమేరకు అశోక్‌నగర్‌లో అకాడమీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. విజేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మెరుగు కౌషిక్82,ధీరజ్‌రెడ్డి173 ,హరిప్రసాద్‌రాజు 198,కే. శ్రీనివాసులు 475,కిరణ్526,నాగభరత్568, ఐశ్వర్య580,రాజ్‌కుమార్ చౌహాన్ 649,ఆదా సందీప్‌కుమార్703,కే.రాహుల్830, హనిత వేములపాటి873,కే. శశికాంత్891,మీన899, రావూరి సాయి అలేఖ్య938, నవ్యశ్రీ995.విజేతలుగా నిలిచారు. అకాడమీ డైరెక్టర్ బాలలత విద్యార్థుల కృషిని వివరించారు. విజేతలు తమ విజయగాథలను విన్పించారు.సివిల్స్ విజేతల పారెంట్స్‌పారెంట్స్‌కూడా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## 50ర్యాంకుల సాధించిన అనలాగ్ ఇనిస్టిట్యూట్..




అనలాగ్ ఐఏఎస్ ఇనిస్టిట్యూట్(ఇందిరాపార్కు క్రాస్ రోడ్స్, దోమలగూడ) ప్రతిష్టాత్మక సివిల్స్‌పరీక్షల్లో అన్ని బ్రాంచీలు కలిపి 50 టాప్ ర్యాంకులను సాధించింది. 12, 26, 47, 50..తదితర ర్యాంకులను 100లోపు 6 ర్యాంకులను సాధించింది .ఇనిస్టిట్యూట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్‌విన్నకోట మాట్లాడుతూ తమ సంస్థసివిల్స్‌లో అద్భుత విజయాలను సాధిస్తుందన్నారు.హనిత వేములూరి 887 (విశాఖ)ర్యాంకు సాధించింది. హనిత తన విజయనేపథ్యాలను వివరించింది. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ...

# కోటి రూపాయల ఆస్తిని చవగ్గా కాజేసిన అధికార పార్టీ నేత

- నా సంతకం లేకుండా అక్రమంగా మా ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకున్న కాంగ్రెస్ నేత ఫరీద్‌పై చర్యలు తీసుకోవాలి
- నా తండ్రికి మాయమాటలు చెప్పి, మద్యం తాగించి గుట్టు చప్పుడు కాకుండా ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు
- ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుండగా అంబర్‌పేట పోలీసులతో కలిసి బెదిరింపులకు పాల్పడుతున్నారు
- వేధింపులు,బెదిరింపులు ఇలాగే కొనసాగితే కుటుంబమంతా మూకుమ్మడిగా ఆత్మహత్యలు చేసుకుంటాం
- గోల్నాక దుర్గా నగర్‌కు చెందిన ఆనంద్, ఉషశ్రీ దంపతులు హెచ్చరిక



అంబర్ పేట్,మేజర్ న్యూస్ : తన కన్న తండ్రి పరిష సాయికుమార్ కు మాయ మాటలు చెప్పి ఆయనకు మద్యం తాగించి తనకు ఎలాంటి సమాచారం లేకుండా తన సంతకం లేకుండా తాత పేరునా ఉన్న అంబర్ పేట అలీ కేఫ్ దుర్గా నగర్ లోని 100 గజాల స్థలాన్ని గోల్నాక డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఫరీద్ అక్రమంగా కొనుగోలు చేశాడని తన కుటుంబాన్ని తీవ్రంగా వేధిస్తున్నాడని పరిష ఆనంద్ ఆరోపించారు. అంబర్ పేట పోలీసులతో కలిసి ఫరీద్ ఇంటిని ఖాళీ చేయమని తనను బెదిరిస్తున్నాడని, బెదిరింపులు వేధింపులు ఇలాగే కొనసాగితే తాను తన భార్య పిల్లలు మూకుమ్మడిగా ఆత్మహత్యకు పాల్పడతామని ఆయన తెలిపారు. తమ ఆత్మహత్యకు ఫరీద్, అంబర్ పేట పోలీసులే కారణమని ఆయన ఆరోపించారు. పరిషా ఆనంద్, ఆయన భార్య పరిష ఉష్రశీలు మీడియాతో మాట్లాడుతూ తమ గోడును వెళ్ళబోసుకున్నారు. తన తల్లి పరుష స్వరూప రాణి తండ్రి అయిన అంజయ్య కొన్ని ఏళ్ల క్రితం దుర్గా నగర్ లో 2 వందల చదరవు గజాల స్థలాన్ని కొనుగోలు చేశారని ఆనంద్ తెలిపారు. అయితే తన తల్లి స్వరూప రాణి పేరున ఉన్న ఈ స్థలాన్ని తండ్రి సాయికుమార్ తన పేరున మార్చుకుని ముందుగా వంద గజాల స్థలాన్ని ఇతరులకు అమ్ముకున్నాడని ఆయన తెలిపారు. అప్పటినుంచి తన భార్య ఇద్దరు పిల్లలు, తల్లి తండ్రులతో కలిసి మిగిలిన 100 చదరవు గజాల ఇంటిలో( నెంబర్ 2-3-692/1/డి/28) ఉంటున్నామని ఆయన తెలిపారు. కొద్ది రోజుల క్రితం గోల్నాక డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఫరీద్ తన తండ్రి సాయికుమార్ కు రోజు మద్యం తాగిస్తూ, ఆయనకు మాయ మాటలు చెబుతూ ఒక్కగానొక్క కుమారుడినైనా తనకు ఎలాంటి సమాచారం లేకుండా తానుంటున్న 100 చదరవు గజాల స్థలాన్ని గుట్టు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆనంద్, ఉష్రశీ దంపతులు తెలిపారు. తనకు సమాచారం ఇవ్వకుండా, తన సంతకము లేకుండా ఫరీద్ తమ ఇంటిని ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకుంటాడని వారు ఆరోపించారు. దీంతో తాను న్యాయం సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించి పార్టిషన్ సూట్ ను ( కేసు నంబర్ 5818) ఫైల్ చేశానని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఈ కేసు సిటీ సివిల్ కోర్టులో నడుస్తున్న క్రమంలో ఫరీద్, అంబర్ పేట ఎస్సై విజయ్ కుమార్ తో కలిసి బెదిరింపులకు పాల్పడుతూ తనతో పాటు భార్య ఇద్దరు పిల్లలను తాను పుట్టిన తన తాత ఇంటి నుంచి బలవంతంగా వెళ్ళగొట్టాలని ప్రయత్నిస్తున్నారని ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై తాను గౌరవ కోర్టుకు, తూర్పు మండలం డిసిపికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మమ్మద్ అబ్దుల్ ఫరీద్, అంబర్ పేట ఎస్సై విజయ్ కుమార్ వేధింపులు, బెదిరింపులు ఇలాగే కొనసాగితే తాను తన భార్య ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి ముందే మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకుంటామని ఆనంద్ హెచ్చరించారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రయోగాధార పరిశోధనపై గీతమ్‌లో వేసవి పాఠశాల



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) హైదరాబాద్ లో ఆర్థిక, ఎకనామిక్స్ శాస్త్రాలలో ప్రయోగాధార పరిశోధన ద్వారా నైపుణ్యాలను మెరుగు పరచు కునేందుకు, ఆయా రంగాల నిపుణులతో పరిచయాలను పెంపొందించు కునేందుకు మే 20 నుంచి 24న తేదీ వరకు నేనని పాఠశాలను నిర్వహించనున్నట్లు కన్వీనర్ డాక్టర్ అజయ్ కుమార్. వెల్లడించారు, పీహెచ్ డీ విద్యార్థులు, అధ్యాపకులు, మేనేజ్మెంట్ విద్యార్థులకు పరివర్తన అనుభవాన్ని అందించే లక్ష్యంతో జి ఎస్ బి లోని ఆర్థిక విభాగం దీనిని నిర్వహిస్తున్నట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక,అకౌంటింగ్ పరిశోధనలో నైపుణ్యాలు,జ్ఞానాన్ని పెంపొందించడం కోసం నిర్వహిస్తున్న ఈ వారం. రోజుల కార్యక్రమంలో భాగంగా, జీఎస్ఏలో కొత్తగా స్థాపించిన బ్లూమ్బర్గ్ ఫైనాన్స్ ల్యాబ్ ను వినియోగించుకునేలా సెషన్లు రూపొందించినట్టు తెలిపారు. ఈ వారం రోజుల కార్యక్రమంలో పాల్గొనేవారు, కార్పొరేట్ ఫైనాన్స్, కార్పొరేట్ గవర్నెన్స్, బిహేవియరల్ ఫెన్షన్స్ /ఎకనామిక్స్ పాటు ఎకనామిక పాలసీ చర్చల గురించి తెలుసుకుంటారన్నారు.పరిశోధనా ఇతివృాఎత్తాలను రూపొందించడం, అనుభానిక పరిశోధనలో విధానపరమైన సవాళ్లను పరిష్కరించడం, ఆచరణాత్మక అంతర్వృాఎష్టులతో నైపుణ్య కథనాల ను ప్రభావవంతంగా రాయడం, ప్రచురించడం చేస్తారని డాక్టర్ అజయ్ వివరించారు. అంతేగాక, ఎంపిక చేసుకున్న ఒక ప్రాజెక్టులో పనిచేస్తారని, ఈ కార్యక్రమం ముగిసిన 30 రోజులలోవు ముసాయిదా ప్రాజెక్టు నివేదికను సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఐఐఎం నాగపూర్ చెందిన డాక్టర్ సతీష్ కుమార్, ఐఐఎం సిబ్లింగ్ కు చెందిన డాక్టర్ వర్ణిత వంటి ప్రఖ్యాత నిపుణులు, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా పాల్గొంటారని తెలిపారు. పీహెచ్ డీ విద్యార్థులు, అధ్యాపకులు, మేనేజ్మెంట్ విద్యార్థులు, ఆర్థిక, దాని అనుబంధ రంగాలలో పరిశోధన చేసే వారు కూడా ఈ వేసవి పాఠశాలలో పాల్గొనడానికి అర్హులని డాక్టర్ అజయ్ స్పష్టీకరించారు.పేర్ల నమోదు, రుసుము, వసతి తదితర వివరాల కోసం తన మొబైల్ నెం. 88266 99667ను సంప్రదించాలని,లేదా 14. కు ఈ-మెయిల్ చేయాలని కన్వీనర్ సూచించారు.

## జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణిని సత్కరించిన టిఎన్‌జిఓ జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉగాది,రంజాన్ పండుగలతోపాటు పదవ తరగతి స్పాట్ వాల్యూయేషన్ క్యాంపులను ఎంతో విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణిని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం. భాస్కర్,జాయింట్ సెక్రెటరి జయంతి రెడ్డిలు ప్రత్యేకంగాకల్సి ఆమెకు పూలబోకే అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చారి,రాజశేఖర్, రాజ్ కువార్,అర్చనా,అనురాధ,సరళారెడ్డి,విజయలక్ష్మి,సుగుణా రెడ్డి,అజ్మత్,విల్లియం,ఖాజా,సోహెల్,అహ్మద్,ఫయాజ్,అల్తాఫ్,గిరిజా తదితరులు పాల్గొని,డి.ఈ.ఓ.కు అభినందనలు తెలియజేశారు.

## చంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గంలో పర్యటించిన బిజెపి హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కె. మాధవి లత



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః బి.జె.పి. హైదరాబాద్ నియోజకవర్గం లోక్‌సభ అభ్యర్థి కె. మాధవి లత మంగళవారం చంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడ,సి.ఆర్.పి.ఎఫ్.క్వార్టర్స్,చంద్రాయణ్‌గుట్ట,కుమ్మర్‌వాడి,ఇందిరానగర్ తదితర బస్తీల్లో స్థానిక బి.జె.పి. నేతలతోకల్సి పాదయాత్రచేసి, ఓటర్లనుకల్సి మజ్లీస్ పార్టీని ఓడించాలంటే, వచ్చే ఏన్నికల్లో బి.జె.పి. పార్టీకే ఓటువేసి,తనను గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం : మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా ఇన్చార్జి మాధవరం కాంతారావు అన్నారు. కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ లో మధుకర్ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాధవరం కాంతారావు, సుభాష్ చంద్ర బోస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు కర్ర గోపి, నర్వ పవన్, సత్తిరాజు గుప్తా, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషంగా ఉండాలి.. వి.జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషంగా ఉండాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానంలో జరిగిన శ్రీమదలర్మేల్ మంగా పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల 33వ వార్షిక బ్రహ్మోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, భాషిపాక యాదగిరి నియోజకవర్గ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అనాధ చిన్నారులతో కలిసి జన్మదినోత్సవ వేడుకలు జరుపుకున్న మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్,టి.పి.సి.సి. ఏస్సీ సెల్ మాజీ చైర్మన్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మిత్ర కృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హెల్పింగ్ హ్యాండ్స్ చిన్నారులతోకల్సి మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ ఏలాంటి ఆడంబరం లేకుండా తన జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మిత్ర కృష్ణ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి, తన జన్మదినోత్సవ వేడుకలను అనాధ చిన్నారులతోకల్సి జరుపుకున్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. అనంతరం అనాధ చిన్నారులతోకల్సి మిత్ర కృష్ణ సహా పంక్తి భోజనం చేశారు.

## ఇటువంటి నేతను ఎంపీగా గెలిపించుకుంటే

# అభివృద్ధి రెట్టింపు అవుతుంది

## ఎమ్మెల్యే కేపీ



గాజులరామారం మేజర్ న్యూస్ : గత 20 ఏళ్లుగా పదవులు వచ్చినా, రాకున్నా ప్రజా క్షేత్రంలో ఉంటూ ఎన్నో వైద్య శిబిరాలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి కల్పనతో ప్రజల్లో మమేకమైన నాయకుడు మన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అని, ఇటువంటి నేతను ఎంపీగా గెలిపించుకుంటే అభివృఎద్ధి రెట్టింపు అవుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా మంగళవారం 125 గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృఎత స్థాయి సమావేశానికి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానందలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర సమయంలో ప్రజలను పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి డమ్మీ అభ్యర్థిగా సునీతమ్మను ఎంపీ అభ్యర్థిగా నిలిపి బిజెపి గెలువుకు తోడ్పాటునం దిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ప్రజలకు కష్టాలు మొదలయ్యాయన్నారు. గత 10 ఏళ్లలో ఎన్నడూ కనబడని వాటర్ ట్యాంకర్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి జోరుగా తిరుగుతూ ప్రజలకు నీటి కష్టాలను గుర్తు చేస్తున్నాయన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృఎద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి ఎదిగిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఐటీ రంగంలో పెట్టుబడులు తేవడం, ఫ్లై ఓవర్లు నిర్మించడంలో అభివృఎద్ధి పథంలోకి నడిపిన ఘనత కెసిఆర్ దేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బిజెపి పార్టీకి ఓటు వేసినట్లేనని, ప్రతి ఒక్కరూ ఆలోచించండి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ ప్రచారంలో ప్రతి నాయకుడు, నాయకుడు ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ గెలువు అవసరాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీ గెలిపించేందుకు కృఎషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనను చూసి

# ఆకర్షితులు అవుతున్న ప్రజలు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మద్దతును ఇచ్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వస్తు న్నారని కేంద్ర పర్యాటక, సాంస్కృఎతిక, ఈశాన్య రాష్ట్రాల మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం దానం నాగేందర్ బంధువు, దానం నాగేందర్ శిష్యు లు కాసర్ల శ్రీనివాస్ బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమ క్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి శ్రీనివాసు మెడలో పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. నరేంద్రమోదీ పాలనను చూసి ప్రజలంతా ఆకర్షితులు అవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచందర్రెడ్డి మాట్లాడుతూ.... బిజెపి గెలువును ఎవ్వరు ఆపలేరని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ... బీజేపీతోనే అభివృఎద్ధి సాధ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో పందిర్ల ప్రసాద్, నర్సింగ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

### సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి
### జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీ,
### ఇతర అధికారులతో సమీక్షా సమావేశం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న లోక్సభ ఎన్నికల నేపథ్యంలో భారీ భద్రత ఏర్పాట్లు చేపడుతోంది పోలీస్ శాఖ. పోలింగ్ సందర్భంగా క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లను, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి సమీక్షించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జోనల్ డీసీపీలు, అదనవు డీసీపీ లు, ఏసీపీ, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు సీపీ అవినాష్ మహంతి .లోక్ సభ ఎన్నికలను పకడ్భఉ్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృఎషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణతో పని చేయాలన్నారు. ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలన్నారు. సైబరాబాద్ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల అదనవు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. విస్తృఎతస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం ముఖ్యంగా ఉచితాలను పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు.ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఎన్నికల నిబంధనలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు.ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో ఎదురైన సమస్యలపై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలన్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక ప్రాంతాలను విధిగా పర్యటిస్తూ అట్టి ప్రాంతాలపై దృఎష్టిసారిం చాలని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి తెలిపారు.ఈ సమావేశంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయల్ దేవీస్, ఐపీఎస్., మాదాపూర్ డీసీపీ డా. జి. వినీత్, మేడ్చల్ డీసీపీ నితికా పంత్, శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, , బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, రాజేందర్నగర్ డీసీపీ శ్రీనివాస్, డీసీపీ కె. ప్రసాద్, ఉమెన్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృఎజన కర్ణం, సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, ఎస్బి డీసీపీ సాయిశ్రీ, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ డివి శ్రీనివాసరావు, ఐపీఎస్., మేడ్చల్ ఎస్ఓటీ డీసీపీ డి. శ్రీనివాస్, ఏడీసీపీలు, ఏసీపీలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు...



## కార్వాన్ నియోజకవర్గంలో పర్యటించిన బిజెపి
## హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కె. మాధవి లత



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః బి.జె.పి. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత సోమవారం కార్వాన్ నియోజకవర్గంలోని పలు బస్తీల్లో పాదయాత్రచేసి, ఓటర్లను నేరుగాకల్సి వచ్చే లోక్సభ ఎన్నికల్లో మూడోసారి భారత ప్రధాని నరేంద్రమోడిని భారత ప్రధానిగా చూడాలంటే మీ ఓటును బి.జె.పి. పార్టీ గుర్తుమీద ఓటువేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో బి.జె.పి. పార్టీ నేతలు తదితరులు ఉన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మతతత్వ పార్టీలకు ఎల్బీనగర్‌లో చోటు లేదు

● మల్కాజ్‌గిరి గెలుపే కాంగ్రెస్ పార్టీ సైన్యం లక్ష్యం ● శాసనసభ ఎన్నికల్లో భౌతికంగా గెలువు మాదే ● కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్లో మతతత్వ పార్టీలకు స్థానం లేదని గడచిన ఎన్నికల్లో ప్రజలు నిరూపించారని లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఓడిన గెలిచినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు. రెండు లక్షల 85 ఓట్లలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గెలుచుకున్న ఓట్లు 1లక్షా 10 పదివేలు మాత్రమే, మిగిలిన 1లక్ష్యా 85 వేల ఓటర్లు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని విస్మరించారని ఆరోపించారు. జరగబోతున్న మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరవున పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించల్సిన అవశ్యకత ప్రతి కాంగ్రెస్ పార్టీ సైన్యంపై ఉందన్నారు.మొన్నటి ఎన్నికల వరకు బీజేపీ, బీ ఆర్ ఎస్ లు ఏవిధంగా కుమ్మక్కై అడుగడుగునా కాంగ్రెస్ ను భూస్థాపితం చేయాలని ప్రయత్నించి విఫలం చెందారో అందరికీ తెలిసిన విషయమే . ఇప్పుడు మరొక్కసారి రెండు పార్టీ లు లోపాయికారీ ఒప్పందాలతో కుమ్మక్కై కాంగ్రెస్ ను దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు..బీ ఆర్ ఎస్ కు చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బీజేపీ కి ఓట్ వేయాలని బహిరంగంగా చెబుతున్నారనీ ఆయన ఆరోపించారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలకు భయపడి బీజేపీ ముందు సాగిల పడి మొక్కుతున్నరనీ ఎద్దేవ చేశారు.ఈ కుట్రలను భగ్నం చేయాలి మల్కాజిగిరి గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా మా వంతు సహాయకరాలు పార్టీకి ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.ఇది ప్రజాస్వామ్యనికి రాజ్యాంగాన్ని విధ్వంసం చేసి నియంతృత్వం తెద్దమనుకుంటున్న బీజేపీ కి మధ్య జరుగు తున్న ఎన్నికలన్నారు. ప్రజలు చైతన్యం చూయించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, శ్రీనాథ్ ,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణగూడలో కుంగిన రోడ్డుకు మరమ్మతులు.



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారాయణగూడ ఫ్లైఓవర్ పక్కన ,మే ఫీల్ రెస్టారెంట్ సమీపంలో కుంగిన రోడ్డు ను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి సూచన మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ మంగళవారం మరమ్మతులు చేయించారు. జలమండలి, జిహెచ్ఎంసి సిబ్బందితో మండుటెండలో నిలబడి ప్రజల సౌకర్యార్థం పనిచేయించారు. డివిజన్లో కొన్ని ప్రాంతాల్లో రోడ్లు కుంగినట్లు బస్తీల ప్రజలు తనకు తెలిపారని మేనేజర్ మహేందర్ రెడ్డి కి చెప్పారు. సిబ్బందితో ఆ ప్రాంతాల్లో కూడా తక్షణమే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. రోడ్లు డివిజన్ కు జీవనాడులని, కుంగిన ప్రతిచోట తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. బస్తీలలో మంచినీరు ఇబ్బందులేకుండా వేసవి తాపం నుంచి వారిని కాపాడాలని మరో మారు మేనేజర్ కు ఈ సందర్భంగా రామన్ గౌడ్ స్పష్టం చేశారు.

# ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్లను క్రమబద్ధీకరించాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నేషనల్ హెల్త్ మిషన్ ఎన్.హెచ్.ఎం స్కీములో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేయుచున్న నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) లను రాష్ట్ర ప్రభుత్వం పర్మనెంట్ చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎం నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్స్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షురాలు కే నిశాంతిని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎం నరసింహ మాట్లాడుతూ.. ఎన్ హెచ్ ఎం స్కీములో కాంట్రాక్ట్ పద్ధతిన నియమించుకునే సందర్భంలోనే వీరికి రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్ ఆధారితంగా సెలక్షన్ చేయటం జరిగిందని, కరోనా లాంటి పరిస్థితుల్లో సైతం పేద ప్రజలకు అండదండగా ఉండి వారి సేవలను అందించి వారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టినటువంటి నర్సింగ్ ఆఫీసర్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంట్రాక్టు చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం కాంట్రాక్టు ఉద్యోగులకు ఇవ్వాలి అని ఉన్నప్పటికీ వీరికి అతి తక్కువ జీతాలు చెల్లిస్తున్నారని చట్ట ప్రకారం వీరి జీవితం 36వేల 750 ఇవ్వాల్సి ఉండగా కేవలం రూపాయలు 29,900/- మాత్రమే చెల్లిస్తూ గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురి చేస్తున్నదని వారు విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన వీరికి న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ … రాబోయే రిక్రూట్మెంట్లో కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్లకు 30 మార్కులు వెయిటేజీ ఇచ్చి వీరు అందరినీ పర్మనెంట్ అయ్యేందుకు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నటువంటి నర్సింగ్ ఆఫీసర్లను విస్మరించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని వారు తెలియజేశారు. నర్సింగ్ ఆఫీసర్లు అధిక పని భారంతో సతమతమవుతున్నారని అన్ని స్థాయిల్లో సరిపడా సిబ్బందిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర నూతన కమిటీ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షురాలుగా కే నిశాంతిని, ప్రధాన కార్యదర్శిగా మరియా, ఉపాధ్యక్షులుగా కె. చంద్రకాంత్, బి రత్నకుమారి, సహాయ కార్యదర్శిగా బి వనిత ఎస్.కె హిమామ్బి, కోశాధికారిగా ఎస్ సరితలను ప్రకటించారు.

## ఉగాది పురస్కారాలు




ఆర్ట్స అకాడమి ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవం వ్యవస్థాపకులు లలితా రావు రవీందభ్రారతి లో జరిగింది.ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు.భరణి శంకర్ జ్యోతి రెడ్డి వల్లూరి విజయ కుమార్ పి.పద్మావతి అతిధులుగా హాజరయారు. **ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

## ఆకాష్‌పురిలో శ్రీరామ శోభయాత్రకు శ్రీరాముడి విగ్రహాన్ని సిద్ధం చేసిన ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః ప్రతి ఏటా శ్రీరామ నవమి పండుగ సందర్భంగా దూల్‌పేట్‌లోని ఆకాశ్‌పురినుంచి భారీ ఏత్తున నిర్వహించే శ్రీరామ శోభ యాత్రను,ఈసారికూడ గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ పెద్ద ఏత్తున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. ఈ శోభయాత్ర ధూల్‌పేట్‌నుంచి బయలుదేరి,మంగళ్‌హాట్, పురానాపూల్, జుమ్మెరాత్‌బజార్,చుడిబజార్, బేగంబజార్ ఛత్రీ,సిద్దిఅంబర్‌బజార్, కోఠి, సుల్తాన్‌బజార్‌గుండా హనుమాన్ టెక్డీలోని హనుమాన్ వ్యాయామశాలవరకు చేరుకుటుందని ఆయన చెప్పారు. శ్రీరామ శోభయాత్రలో ఇటీవల అయోధ్యలోని శ్రీరామ మందిరంలో ఏవిధంగా అయితే శ్రీరాముడిని బాల రాముడి రూపంలో విగ్రహాన్ని ప్రతిష్టించినట్లే, ఈసారికూడ మహా శోభయాత్రలో అదే రూపంలో బాల రాముడి విగ్రహాన్ని ఊరేగిస్తున్నట్లు ఏమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. శ్రీరామ మహా శోభయాత్రకు వివిధ ప్రాంతాలనుంచి భారీగా తరలివచ్చి,శోభయాత్రను దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.

# సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని దేశంలోనే నెంబర్1 చేస్తా-దానం నాగేందర్




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః పార్లమెంట్ ఎన్నికల వేళ ఈ 24రోజులు కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కష్టపడితే తాను సంవత్సరంలో 365రోజులు సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ పేర్కొన్నారు. ముషీరాబాద్‌లో ముషీరాబాద్ నియోజకవర్గపరిధిలోని బూతుస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు అన్ని డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్‌నేతలు, యూత్ కాంగ్రెస్‌నేతలు, ఎన్‌ఎస్‌యూనేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యుడు కార్యక్రమాన్ని సమన్వయం చేయగా అరవింద్ సభకు అధ్యక్షత వహించారు.తమ ప్రత్యర్థిబీజేపీ అని అన్నారు. కాంగ్రెస్‌పార్టీలో తాను నగరంలో చేసిన కృషిని వివరించారు. కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు.సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని దేశంలోనే నెంబర్1 చేస్తా- అన్నారు దానం నాగేందర్ పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఎన్నో నామినేటెడ్ పదవులు ఎదురుచూస్తున్నాయని ,కష్టపడ్డవారికి పదవులు వస్తాయన్నారు. రానున్న జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ ఎన్నికల్లో పార్టీకి అంకితభావంతో పనిచేసేవారికి అవకాశాలు వస్తాయని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు కీలకం కానున్నాయని ఆరు గ్యారెంటీల అమలుకు ఈ కమిటీలు దోహదపడ్తాయన్నారు.బాధ్యతలు ఉంటాయన్నారు.రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ తాను రాజ్యసభలో ఉంటే పార్లమెంట్‌లో దానంను గెలిపించాలని కోరారు. బీజేపీ ఎంపీగా, మంత్రిగా కిషన్‌రెడ్డి గెలిచి నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు.గత పదేళ్ళుగా తాను ప్రజలకోసం.పార్టీ జెండా కోసం పడిన కష్టాన్ని ఆయన వివరించారు. అరవింద్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేసారుఉ. రఘు, హకీం, వాజిద్ హుస్సేన్, రమేశ్, గౌరీశంకర్, వీడీకృష్ణ, కల్పనాయాదవ్,జీ.నాగభూషణం తదితరులు ఈ బూత్‌స్థాయి సమావేశంలో పాల్గొన్నారు.

# నూతన శ్రేణి ఇండి బ్రీజ్ ఇండస్ట్రియల్ ఎయిర్ కూలర్‌లను ప్రవేశపెట్టిన క్రాంప్టన్

## ఇది వేసవి తాపాన్ని తగ్గించే 'జల్దీ కూలింగ్' అందిస్తుంది

హైదరాబాద్,మేజర్ న్యూస్ : నాణ్యమైన, గృహోపకరణాలలో నూతన ఆవిష్కరణలలో తన నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ మీ నివాస స్థలాలను అధునిక, అసమానమైన శైలితో నిరంతరం పునర్నిర్వచిస్తుంటుంది. దీన్ని కొత్త స్థాయికి తీసుకువెళ్లి, క్రాంప్టన్ తన ఇండిబ్రీజ్ ఇండస్ట్రియల్ కూలర్ శ్రేణిని ప్రారంభించడం ద్వారా మరోసారి కూలింగ్ పరిష్కారాలను మారుస్తోంది. 95 మరియు 135 సామర్థ్యాలలో లభించే ఈ పారిశ్రామిక-స్థాయి కూలర్‌లు ప్రత్యేకంగా ఫ్యాక్టరీలు, గిడ్డంగులు, ఓపెన్ కిచెన్‌లతో కూడిన రెస్టారెంట్‌లు, పెద్ద లాబీ ప్రాంతాల వంటి పెద్ద, బహిరంగ ప్రదేశాల అవసరాలను తీర్చడానికి రూపొందించబడ్డాయి.

శీతోష్ణస్థితి మార్పు ఒక కఠినమైన వాస్తవికతగా మారడం, ఉష్ణోగ్రతలు తీవ్రమైన స్థాయికి పెరగడం వలన, రాబోయే సీజన్‌లో మనం విపరీతమైన వేడిని ఎదుర్కొనే అవకాశం ఉంది. తీవ్రమైన వడగాడ్పులు, మండే ఉష్ణోగ్రతల నేపథ్యంలో రోజంతా పని చేసిన తర్వాత తక్షణ చల్లదనాన్ని అనుభవించడం చాలా ముఖ్యం. తక్షణ చల్లదనం అనేది వేడిని ఎదుర్కోవడానికి మాత్రమే కాకుండా వేసవి నెలలలో సౌకర్యం, సౌలభ్యం, మొత్తం శ్రేయస్సును నిర్ధారించడానికి కూడా అవసరం. అందువల్ల, కూలర్‌లు తమ అందు బాటు ధర, మన్నిక, శక్తి-సమర్ధవంతమైన లక్షణాలతో విలువైన పరిష్కారాన్ని అందిస్తాయి, ఎప్పుడైనా, ఎక్కడైనా సరైన చల్లదన వు సౌకర్యాన్ని అందిస్తాయి. సంప్రదాయ మెటల్ కూలర్లుతక్కువ ఖర్చుతో కూడుకున్నవి అయినప్పటికీ, పెద్ద, ఓపెన్ స్పేసెస్ లో చల్లదనాన్ని అందించడంలో అవి తరచూ విఫలమవుతుంటాయి. వినియోగదారుల అనుభవాన్ని పెంపొందించడానికి క్రాంప్టన్ నిబద్ధతకు అనుగుణంగా, కంపెనీ కొత్త శ్రేణి పారిశ్రామిక ఎయిర్ కూలర్‌లను పరిచయం చేసింది అదే ఇండిబ్రీజ్ సిరీస్. ఈ వేసవి సీజన్‌లో జల్దీ కూలింగ్ అందించేందుకు డిజైన్ చేయబడింది. తాజా ఆవిష్కరణ గురించిక్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ బిజినెస్ హెడ్ (లార్జ్ డొమెస్టిక్ అప్లయెన్సెస్) శ్రీ మల్హార్ వాడ్కే మాట్లాడుతూ, ఇండిబ్రీజ్ ఇండస్ట్రియల్ కూలర్ శ్రేణిని ప్రారంభించడం అనేది క్రాంప్టన్ తన కస్టమర్ల అవసరాలతో పాటు అభివృద్ధి చెందాలనే అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. మన నివాస స్థలాలు రూపాంతరం చెందాయి; అవి ఇకపై నివాస స్థలాలు మాత్రమే కాదు, వివిధ కార్యకలాపాలలో సౌలభ్యం కీలక పాత్ర పోషించే డైనమిక్ పరిసరాలు. అదేవిధంగా, పారిశ్రామిక ప్రదేశాలకు కార్మికుల శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే, సరైన ఉత్పాదకతను నిర్ధారించే పరిష్కారాలు అవసరం. ఇండీ బ్రీజ్ ఇండస్ట్రియల్ కూలర్లు పారిశ్రామిక / విభిన్న సెట్టింగ్‌లలో శక్తివంతమైన, నమ్మదగిన చల్లదనం కోసం పెరుగుతున్న ఈ అవసరాన్ని పరిష్కరిస్తాయి. క్రాంప్టన్ అధునాతన సాంకేతికత, మార్గదర్శక ఆవిష్కరణలతో అడ్డంకులను



బద్దలు కొట్టిన చరిత్రను కలిగి ఉంది. ఇండీ బ్రీజ్ ఇండస్ట్రియల్ కూలర్‌లు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాయని మేం విశ్వసిస్తున్నాం. మరింత సౌకర్యవంతమైన, సౌలభ్యవంతమైన వినియోగదారు అనుభవం కోసం మా ఉత్పత్తుల నుండి మీరు ఆశించే అదే అధిక ఫలితాలను అందజేస్తుంది అని అన్నారు.

కచ్చితత్వం, వినూత్నతతో రూపొందించబడిన ఈ కూలర్లు పారిశ్రామిక ప్రదేశాల కోసం చల్లదనవు పరిష్కారాలను పునర్నిర్వచించటానికి రూపొందించబడ్డాయి. పారిశ్రామిక సెట్టింగ్‌లకు హెవీ-డ్యూటీ వినియోగాన్ని తట్టుకోగల బలమైన పరికరాలు అవసరమని క్రాంప్టన్ అర్థం చేసుకుంది. అందువల్ల, వాటి అధునాతన ఫీచర్లు, విశ్వసనీయ పనితీరుతో ఇండీ బ్రీజ్95, ఇండీ బ్రీజ్135లు పారిశ్రామిక వాతావరణంలో చల్లదనవు అనుభవాలను పెంచడానికి సెట్ చేయబడ్డాయి. ఇవి అసమానమైన సౌలభ్యం, సామర్థ్యాన్ని అందిస్తాయి.

**ఉత్పత్తుల వివరాలుకింద ఇవ్వబడ్డాయి:** ఇండీ బ్రీజ్ 95 దీర్ఘకాలవు పనితీరు, విశ్వసనీయతను నిర్ధారిస్తూ, బలమైన డబుల్-బేరింగ్ మోటార్ మెరుగుదలని కలిగి ఉంది. అధిక సాంద్రత కలిగిన హనీకోంబ్ ప్యాడ్‌లు, 17 అంగుళాల మాటెల్ ఫ్యాన్ బ్లేడ్‌తో, ఇది 65003/ శక్తివంతమైన వాయు ప్రవాహాన్ని అందిస్తుంది. ఫుల్లీ కొలాప్సిబుల్ లౌవర్‌లు, ఎవర్‌లాస్ట్ పంప్, ఆటో-ఫిల్ ఫంక్షనాలిటీతో అమర్చబడి, ఇది సౌలభ్యం, సామర్థ్యాన్ని అందిస్తుంది. దీని ఇన్వర్టర్ సామర్థ్యం,హెవీ-డ్యూటీ క్యాస్టర్ చక్రాలు దానిని సులభంగా వినియోగించుకోదగినదిగా చేస్తుంది. ఇండీబ్రీజ్ 135కూడా పై లక్షణాలనే కలిగి ఉంటుంది. అదనంగామరింత పెద్ద స్థలాల కోసం రూపొందించబడిన మెరుగుదలలతో. దీని డబుల్-బేరింగ్ మోటారు మన్నికను నిర్ధారిస్తుంది. 20 మెటల్ ఫ్యాన్ బ్లేడ్ అధిక గాలి ప్రవాహాన్ని సులభతరం చేస్తుంది. ఆకట్టుకునే 90003/ని అందిస్తుంది. ఫుల్లీ కొలాప్సిబుల్ లౌవర్‌లు, ఎవర్‌లాస్ట్ పంప్, ఆటో-ఫిల్ ఫంక్షనాలిటీతో, ఇది సరైన,సుస్థిరమైన పనితీరుకు హామీ ఇస్తుంది. ఇది ఇన్వర్టర్ అనుకూలమైనది. మెరుగైన మొబిలిటీ కోసం హెవీ-డ్యూటీ క్యాస్టర్ వీల్స్‌తో అమర్చబడి ఉంటుంది. ఇండీ బ్రీజ్ శ్రేణి ఎయిర్ కూలర్‌లు క్రాంప్టన్ రిటైల్ స్టోర్‌లలో, ఇ-కామర్స్ ఛానెల్‌లలో రూ. 25,000 నుండి రూ. 29,000ధరల శ్రేణిలో అందుబాటులో ఉన్నాయి.

**క్రాంప్టన్ గురించి:** 85 సంవత్సరాలకు పైగా బ్రాండ్ వారసత్వంతో, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్. ఫ్యాన్లు, రెసిడెన్షియల్ పంపుల విభాగంలో భారతదేశ మార్కెట్ లీడర్. సంవత్సరాలుగా, సంస్థ ఆధునిక వినియోగదారులకు వినూత్న ఉత్పత్తుల శ్రేణిని అందించడానికి నిరంతరం కృషి చేస్తోంది. ఇందులో అత్యుత్తమ నాణ్యత, అధిక-పనితీరు గల ఫ్యాన్‌లు, పంపులు, లైటింగ్ సొల్యూషన్‌లు, వాటర్ హీటర్లు; ఎయిర్ కూలర్లు; మిక్సర్ గ్రైండర్లు, ఎయిర్ ఫ్రయ్యర్లు, ఓటీజీ, ఎలక్ట్రిక్ కెటిల్స్ మొదలైన చిన్న వంటగది ఉపకరణాలు, అలాగే ఐరన్‌లు, అంతర్నిర్మిత వంటగది ఉపకరణాలు వంటి ఇతర గృహోపకరణాలు లాంటివి ఉన్నాయి. వినియోగదారుల అవసరాలను బాగా అర్థం చేసుకోవడం, తీర్చడం మాత్రమే కాకుండా, శక్తి సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడేందుకు గాను కంపెనీ బ్రాండ్, ఇన్నోవేషన్‌లలో కూడా పెట్టుబడి పెట్టింది. వినియోగదారు వ్యాపారం తన వినియోగదారులకు విస్తృత సేవా నెట్‌వర్క్, పటిష్టమైన విక్రయానంతర సేవలను అందిస్తూ దేశవ్యాప్తంగా బలమైన డీలర్ బేస్ ద్వారా బాగా స్థిరపడిన, వ్యవస్థీకృత పంపిణీ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. సంస్థ యొక్క స్థిరమైన దృష్టి, డ్రైవ్ అనేది శక్తి-సమర్ధవంతమైన ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో సహాయపడింది. ఈ ప్రయత్నాలు అనేక గుర్తింపులు, అవార్డులను కూడా పొందాయి. విద్యుత్ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ సంస్థను మూడు ప్రతిష్టాత్మక నేషనల్ ఎనర్జీ కన్స్యూమర్ అవార్డ్సతో సత్కరించింది. ఇటీవలి అవార్డును కంపెనీ స్టోరేజ్ వాటర్ హీటర్ కు గాను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము2023 సంవత్సరంలో బహుకరించారు. 2019లో కూడా ఈబ్రాండ్ రెండు విభాగాలలో అవార్డును గెలుచుకుంది: సీలింగ్ ఫ్యాన్స్, ఎల్‌ఈడీ బల్బులు. అదనంగా, ఇది డెలాయిట్ ప్రైవేట్ ద్వారా 2022లో భారతదేశవు అత్యుత్తమ నిర్వహణ కంపెనీలలో ఒకటిగా గుర్తింపు పొందింది. డన్ బ్రాడ్‌స్ట్రీట్ ఇండియాచే భారతదేశ టాప్ 500 కంపెనీలు2022'లో జాబితా చేయబడింది. డబ్ల్యూపీపీ, కాంతర్ 2020లో విడుదల చేసిన అత్యంత విలువైన భారతీయ బ్రాండ్‌ల జాబితాలో బ్రాండ్ టాప్ 75లో కూడా కంపెనీ ఫీచర్ చేయబడింది. అంతేకాకుండా, కన్స్యూమర్ ఎలక్ట్రికల్ విభాగంలో హెరాల్డ్ గ్లోబల్, ఆసియా ద్వారా క్రాంప్టన్ 2021 దశాబ్దవు బ్రాండ్‌గా కూడా గుర్తించబడింది.

# మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కేటాయించని కాంగ్రెస్ ఎస్సీ వర్గీకరణ చేస్తుందంటే హాస్యాస్పదంగా ఉంది

## కేశపాగ రామచంద్ర మాదిగ

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ కాంగ్రెస్ కట్టుబడి ఉందని అబద్ధాలు పలుకుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్కరణ చేస్తుందంటే హాస్యాస్పదంగా ఉందని కేశపాగ రామచంద్ర మాదిగ అన్నారు. మంగళవారం షాపూర్ నగర్ ఉషోదయ టవర్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేశపాగ రామచంద్ర మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాదిగ సామాజిక వర్గానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాదిగల అంటే కేవలం నామినేట్ పోస్టులకి పరిమితం చేసేలాగా వారు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు కట్టుబడి ఉంటే జాతీయ నాయకులు మల్లికార్జున్ కర్గేతో వాగ్దానం ఇప్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రెడ్డిలు మాల సామాజికవర్గం ఏలుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు బీసీలకు సమన్యాయం జరగట్లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ తోకల




చిరంజీవి, వంగ ప్రణయ్, వడ్డేపల్లి శివ స్వామి, సిలివేరు శ్రీనివాస్, రాస మల్ల యాదగిరి, యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు నడిమి దొడ్డి సలోమి తదితరులు పాల్గొన్నారు.

# సిటీ సైబర్ క్రైమ్స్ అండ్ ఉమెన్ సేఫ్టీ వింగ్ సిబ్బందికి రివార్డులను అందజేసిన నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మంగళవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లను,డాక్టర్లను,స్టాఫ్‌ను,ఉమెన్ సేఫ్టీ,హైదరాబాద్ సైబర్ క్రైమ్ పి.ఎస్.లలో తమకు అప్పగించిన విధులను ఎంతో చాకచక్యంగా నిర్వహించి,బాధితులకు తగిన న్యాయం చేయడంలో ఎంతో కృషి చేసినందుకుగాను వారికి 2023-2024 సంవత్సరానికిగాను ప్రత్యేకంగా రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. డి. కవిత, సి.సి.ఎస్. డి.సి.పి. ఎన్.శ్వేత,ఏ.సి.పి. ఆర్.జి. శివమారుతి,ఎస్.చాంద్‌బాషా,షీ టీమ్ ఏ.సి.పి.ప్రసన్న లక్ష్మితోపాటు ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటును తక్షణమే విరమించుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర తల్లుల సంఘం మహిళ నేతల డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం - 2009 ప్రకారం ఏర్పాటైన పాఠశాల యాజమాన్య సంఘాల (ఎస్ ఎం సి)ను రద్దుచేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ( ఏ ఏ పీ సి) ల ఏర్పాటును తెలంగాణ రాష్ట్ర తల్లుల సంఘం ఖండిస్తున్నదని రాష్ట్ర నాయకులు వెల్లడించారు. మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సాయి లక్ష్మి లు మాట్లాడారు.. పొదుపు ఐక్య సంఘాల ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుతో పాఠశాలల అభివృఎద్ధి జరగదని ,పిల్లలకు నాణ్యమైన విద్య అంధదని అన్నారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లుల ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కమిటీల ద్వారా మాత్రమే పాఠశాలలకు, విద్యార్థులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. పొదుపు సంఘాల మహిళల చేతిలో పాఠశాలలను పెడితే అవినీతి పెరిగిపోయి ప్రశ్నించే తత్వం సన్నగిల్లుతుందని అన్నారు. కనుక పాఠశాలలకు విద్యార్థులకు న్యాయం జరగాలంటే పాఠశాల యాజమాన్య సంఘాలను కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తల్లుల సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏఏపీసీల ఏర్పాటును విరమించుకోవాలి అంటూ ప్ల కార్డులను చేతబట్టి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమావేశంలో శోభ ,జమున, రామలీల ,మీనాక్షి, లలిత, అనిత గౌడ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## అక్రమంగా నివసిస్తున్న మొరాకో దేశానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేసిన నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మొరాకో దేశానికి చెందిన ఓ వ్యక్తి ఉన్నత విద్య పేరుతో నగరంలో తిష్టవేసి,వీసా గడువు ముగిసినప్పటికి,చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గోంటున్న వ్యక్తిని మంగళవారం హైదరాబాద్ నార్కోటిక్స్ ఏన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు ,టాస్క్‌ఫోర్స్ పోలీసులుకల్సిఅరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... మొరాకో దేశంలోని మారోకైన్ ప్రాంతానికి చెందిన అచ్చిలి అమీన్ (27)పాస్‌పోర్టు గడువు ముగిసినప్పటికి హైదరాబాద్‌లోనే ఉంటూ చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నాడు. ఇతను జాతీయ భద్రతకు హాని కలిగించే అవాంఛనీయనమ కార్యకలాపాలకు పాల్పడకుండా నిరోధించేందుకు ఇతన్ని దేశంనుంచి బహిష్కరించారు. బహిష్కరణ గడువు ముగిసిన తర్వాత మొరాకో పాస్‌పోర్టుతో 2018లో స్టూడెంట్ వీసాపై హైదరాబాద్ నగరానికి వచ్చి,ఉస్మానియా యూనివర్సిటీలోని ఫారిన్ రిలేషన్స్ ఆఫీస్‌లో అడ్మిషన్ తీసుకుని,సికింద్రాబాద్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీలో బి.సి.ఏ.కోర్సులో చేరాడు. ఇతను చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున, అతన్ని కళాశాలకు సక్రమంగా రాకుండ నగరంలో జరిగే పార్టీలు,పబ్‌లకు హాజరయి గంజాయికి అలవాటు పడ్డాడు. ఇతను నగరంలోని స్థానిక మహిళా సయిద్ అలీ మహ్మద్ అల్ కఫ్రియాద్ అనే శరణార్థి పేరుగల పాలస్తీనాకు చెందిన డ్రగ్స్ అడిక్ట్ తో స్నేహన్నా పెంచుకుని డ్రగ్స్ సరఫరాదారుడితో సంబంధాలు పెట్టుకున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం అందదంతో అతన్ని పంజాగుట్ట పోలీసులు అరెస్టుచేసి, అతనివద్దనుంచి గంజాయి మాత్రలు,ల్యాప్‌టాప్,మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాస్, ఎస్.ఐ.లు జి.ఎస్. డానియల్,సి.వెంకటరాములు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గోమాతను రాష్ట్ర మాతగా గుర్తించాలంటూ కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలానుకల్సి విన్నవించిన గోశాల ప్రతినిధులు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్‌ః గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా,గుజరాత్ రాష్ట్ర మాజీ మంత్రి దిలిప్ సంఘానీయా,రాజ్‌కోట్ ఏమ్మెల్యే భానువేన్ బబారియా,బి.జె.పి. నేత జీగర్ రూపాలాలను ప్రత్యేకంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,తెలంగాణ గుజరాతి సమాజ్ కార్యదర్శి చందులాల్ పటేల్,గుజరాతి సమాజ్ ఉపాధ్యక్షులు మహేష్ పటేల్,శివలాల్ పటేల్, అశ్విన్ పటేల్,సురేష్ పటేల్,జనక్ పటేల్,ప్రశాంత్ పటేల్,ప్రథమ్ పటేల్‌లు మర్యాద పూర్వకంగాకల్సి గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించేందుకు తగిన చొరవ తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేసి విన్నవించారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు

## -ఈనెల 18న నోటిఫికేషన్ విడుదల-రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః లోక్‌సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించడానికి పకడ్బందిగా ఏర్పాట్లు చేస్తున్నామని,హైదరాబాద్ పార్లమెంటరి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏ.ఆర్.ఓ.లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేదిన నోటిఫికేషన విడుదల చేసి,అదే రోజునుంచి ఏప్రిల్,25వ తేదివరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నామినేషన్లను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని స్ఫూర్తి భవన్‌లోగల మొదటి అంతస్తులో ప్రతి రోజు ఉదయం 11.00 గంటలనుంచి మధ్యాహ్నం 3.00 గంటలవరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. దాఖలైన నామినేషన్లను ఈనెల 26వ తేదిన పరిశీలించడం జరిగుతుంది, నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 29వ తేదిన చివరి తేదిఅని, ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లను దాఖలు చేయవచ్చన్నారు. అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతి ఇస్తామన్నారు. అభ్యర్థులు తమపై ఏమైనా క్రిమినల్ కేసులు ఉంటే వాటి వివరాలను తప్పని సరిగ్గా న్యూస్ పేపర్,న్యూస్ ఛానల్స్‌లో ప్రచురితం చేయాలన్నారు. నామినేషన్ల దాఖలుకోసం హెల్ప్ డెస్క్‌నుకూడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు డిపాజిట్ కింద రూ. 25వేలు,ఏస్సీ,ఏస్టీ అభ్యర్థులకు మాత్రం రూ. 12,500లను డిపాజిట్



చేయవల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారి, ఏ.ఆర్.ఓ.లు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కాంగ్రెస్.పి.రాజేష్‌కుమార్, రాధాకృష్ణ, సి.పి.ఐ. ఎం.జి.విఠల్,పి.నాగేశ్వర్, మజ్లీస్‌నుంచి య్యద్ అహ్మద్ పాషా ఖురేషి, బి.ఆర్.ఎస్.నుంచి మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ



విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం లో బొజ్జ జయసేన మెమోరియల్ హాల్ లో పుస్తకావిష్కరణ జరిగింది.సనాతన సాహితి, హైదరాబాదు వారి సంయుక్త సహకారంతో కాలజ్ఞాని, సమాజ సంస్కర్త వీరబ్రహ్మేంద్ర యోగి'గ్రంథావిష్కరణ జరిగింది ముఖ్య అతిథి :డాక్టర్ పెదపాటి నాగేశ్వరరావు హాజరయ్యారు. సభాధ్యక్షులుగా ఆచార్యత్రిమూర్తుల గౌరీ శంకర్ విశిష్ట అతిథిగా కె. నాగేశ్వరాచారి (ప్రముఖ కవి, విమర్శకులు) గౌరవ అతిథిగా ఆచార్య కొండవీటి విజయలక్ష్మి గారు,పరిచయ కర్తలు, గ్రంథ ప్రచురణ కర్తలు వులుకూరి చంద్ర ప్రకాశ రావు గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు బీసీ నేత ఉపేంద్రాచారి తెలంగాణ తల్లి రూప శిల్పి బీవీఆర్ చారి బీసీ నేత కుందారం గణేశా చారి హాజరయ్యారు. కొన్యాల శివానందం,ప్రధాన సంచాలకులు, విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం, సభను సమన్వయము చేశారు **/ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి : డీడబ్ల్యూవో పద్మజారమణ

## -ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) ః ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని డీడబ్ల్యూవో పద్మజారమణ అన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో శోభరాణి ఆధ్వర్యంలో ఆర్డీవో సాయిరాం సమక్షంలో భారత ఎన్నికల కమిషన్ ఓటు హక్కుపై అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. వృద్దులు, వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో వీల్‌చైర్ తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. బెడ్‌రెస్ట్ ఓటర్లు ఇంటి వద్దనే ఓటు వేయాలనుకుంటే 12డి ఫాం దరఖాస్తు చేసుకున్న వారు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ.... ఓటు వజ్రాయుధంలాంటిదని, ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని వివరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఆర్‌ఐ రాజేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఐకేబీ, ఏపీఎం, సీనియర్ సిటిజన్లు, ఓటర్లు తదితరులు ఉన్నారు.

# కేసీఆర్‌ను కలిసిన చటరి దశరథ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) ః ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి, ఉద్యమనాయకుడు బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ జన్మదినం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను మంగళవారం ఆయన నివాసంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా కేసీఆర్ దశరథ్‌కు కండువా కప్పి ఆశీర్వాదించారు. పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని, కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని సూచించారు.

## ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్16):ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని,ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ భవిష్యత్తును మార్చేస్తుందని అన్నారు జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ శూర్ అనే తీమ్ తో మంగళవారం జల్ పల్లి మున్సిపాలిటీ మరాఠా భవన్ లో ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు కమిషనర్.ఓటర్ల అందరిచే ప్రతిజ్ఞ చేయించి,మరాఠా భవన్ నుండి జల్ పల్లి బస్ స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.కుల,మత, ప్రాంత,లింగ,జాతి,భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని,కాబట్టి అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ కమిషనర్,ఏవో, డిఎంసి,మేనేజర్,వార్డ్ ఆఫీసర్స్,శానిటేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బంది,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,నూతన ఓటర్లు పాల్గొన్నారు.

# 18న బిఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ విధానాలతో విసుగుచెందిన ప్రజలంతా రాబోవు లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కే మద్ధతివ్వనున్నట్లు మాడ్గుల మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆధరాభిమానాలతో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌తో పాటు తెలంగాణలో భారత రాష్ట్రసమితి అభ్యర్థులు ఘనవిజయం సాధించడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో మంగళవారం బిఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు, విజయడైరీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షులు అంబల్ల జంగయ్యగౌడ్ , సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డిలతో కలిసి బిఆర్‌ఎస్ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.